మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే విద్యుత్ ఉద్యమం



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 43 | మంగళవారం | 15 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## గవర్నర్ పదవికి అశోక్ గజపతిరాజు వన్నె తేవాలి: సీఎం, లోకేష్



మన గళం, అమరావతి : గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజును నియమించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన గౌరవం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రివర్గానికి కృతజతలు తెలియజేశారు. అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా ఆ పదవికి వన్నె తేవాలి అని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అశోక్ గజపతిరాజుకు సీఎం, మంత్రి విషెస్ తెలియజేశారు. 'గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజుకు అభినందనలు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దక్కిన గౌరవం. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను' అంటూ

2లో..



## తిరుపతి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం


- ఎక్స్‌ప్రెస్ రైళ్లలో చెలరేగిన మంటలు - పూర్తిగా కాలిపోయిన ఎక్స్‌ప్రెస్



మన గళం, తిరుపతి : తిరుపతి రైల్వేస్టేషన్‌లోని యార్డ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డ్‌లో ఆగి ఉన్న రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు.. హిసార్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ల బోగీలు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో రైల్వేస్టేషన్ అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శకటాలతో వారు అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి హిసార్ ఎక్స్‌ప్రెస్ సోమవారం ఉదయం 11.50కి తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ప్రయాణికులను రైల్వేస్టే

2లో..

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు



- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మన గళం, న్యూఢిల్లీ : టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి

2లో..

## ఏడాదిగా కృషితో గంజాయిని నియంత్రించాం



- హోంమంత్రి అనిత

మన గళం, అమరావతి : గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. ఈగల్ అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రతిపాదించారని చెప్పుకొచ్చారు. ఈగల్ స్థాపిం చినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్, విజయవాడ, రాజమం

## అన్నమయ్య జిల్లాలో రక్తమోడిన రోడ్డు

- 8 మంది మృతి! మామిడికాయల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా..




మన గళం డెస్క్ : అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఇసుకపల్లి నుంచి మామిడికాయల లోడుతో రైల్వేకోడూరు మార్కెట్ యార్డుకు వెళుతున్న ఐచర్ వాహనం అన్నమయ్య జిల్లాలోని పుల్లంపేట మండలం రెడ్డిపల్లి లోని చెరువు కట్ట వద్ద ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటనలో లారీలో ఉన్న మొత్తం 22 మందిలో ఏడుగురు స్పాట్లో చనిపోగా ఒక వ్యక్తి రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. లారీలో ఉన్న వారిలో శెట్టిపల్లికు చెందిన 19 మంది కూలీలు వారితో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. డ్రైవర్ టర్నింగ్ తీసుకునే సమ యంలో ఒక్కసారిగా లారీ టర్న్ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గాయపడిన కూలీలు చెబుతున్నారు. గాయపడిన వారిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఆరుగురు కూలీలకు, ఇద్దరు చిన్నారులకు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గురైన లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన అధికారులు లారీ కింద ఉన్న మృతదేహాలను, క్షతగాత్రులను బయటకు తీయడానికి వెంటనే

## పాకిస్థాన్‌లో రామాయణ ప్రదర్శన



- కరాచీలో రామాయణాన్ని ప్రదర్శించిన స్థానిక నాటక బృందం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థానీ నాటక బృందం ఒకటి రామాయణ ఇతిహాసాన్ని నాటకంగా ప్రదర్శించి ప్రశం సలు అందుకుంటోంది. కరాచీకి చెందిన స్థానిక నాటక బృందం 'మౌజ్' సాంస్కృతిక సరిహద్దులను దాటి ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. రాముడు, సీత, రావణుడు వంటి కీలక పాత్రల చుట్టూ తిరిగే ఈ ఇతిహాస కథను సమకాలీన ప్రేక్షకులకు అనుగుణంగా, సంప్రదాయ సారాన్ని కాపాడుతూ ప్రదర్శిస్తోంది. ఇందులోని కళాకారులు కూడా

2లో..

## ఆమె ఉరిశిక్షను అడ్డుకోవడం కష్టమే..

- సుప్రీంకోర్టుకు కేంద్రం ప్రభుత్వం వెల్లడి!
- ఉరిశిక్షి తప్పించుకుంటుందా.. లేక యెమెన్ ప్రభుత్వ శిక్షకు బలవుతుందా..?



మన గళం, న్యూఢిల్లీ : మరో 48 గంటల్లో ఉరిశిక్ష భారత ప్రభుత్వం, భారత అత్యున్నత న్యాయస్థానం, ఒక రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమి చేయలేని పరిస్థితి. ఇన్ని వ్యవస్థలు ఒకరికి క్షమాభిక్ష పెట్టించలేకపోవడం ఎంటి అనుకుంటున్నారా..? హత్య కేసులో యెమెన్‌లో ఉరిశిక్ష విధించబడ్డ కేరళ నర్సు నిమిషా ప్రియ ఉరిశిక్షి తప్పించుకుంటుందా.. లేక యెమెన్

2లో..

## మంగళగిరి అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

- రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా చూడాలి
- అధికారులు ఛాలెంజ్‌గా తీసుకుని వందరోజుల్లో చర్యలు చేపట్టాలి
- మంత్రి నారా లోకేష్



మన గళం, మంగళగిరి: మంగళగిరి అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మంగళగిరిలో రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు ఛాలెంజ్‌గా తీసుకుని వందరోజుల్లో చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. స్వచ్ఛతలో తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను లాంఛనంగా ప్రారంభించామని చెప్పుకొచ్చారు మంత్రి నారా లోకేష్. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఇవాళ(సోమవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడారు. చెత్తను తరలించేందుకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్

2లో..



## అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

మన గళం డెస్క్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన అశోక్ గజపతిరాజు, గవర్నర్‌గా రాజ్యాంగ బాధ్యతలను నిష్ఠగా నిర్వహిస్తూ పదవికి వన్నె తెస్తారని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "టీడీపీ సీనియర్

2లో..

## గోవా గవర్నర్‌గా
# అశోక్ గజపతిరాజు

రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# ఆమె ఉరిశిక్షను అడ్డుకోవడం కష్టమే..

ప్రభుత్వ శిక్షకు బలవుతుందా మరి కొద్ది గంటల్లో తేలనుంది. ప్రియా కేసులో విదేశీ నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వం జోక్యం చేసుకునే సామర్థ్యం పరిమితమని, ప్రియా కేసు సంక్లిష్టమైన సమస్యగా ఉందని కేంద్రం కోర్టుకు తెలిపింది. ఆమె ఉరిశిక్షను అడ్డుకునే మార్గాలు చాలా తక్కువగా ఉన్నాయని అటార్నీ జనరల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. యెమెన్‌లో ఏమి జరుగుతుందో మనం తెలుసుకోవడానికి మార్గం లేదనీ.. ఉదయం కూడా యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఈ చర్చల్లో నిమిషా ప్రియను విడుదల చేసేందుకు యెమెన్ ప్రభుత్వం అంగీకరించలేదని స్పష్టం చేసింది. ప్రియాను కాపాడటానికి మిగిలి ఉన్న అవకాశం బ్లడ్ మనీ సెటిల్‌మెంట్ ద్వారానే జరుగుతుందని.. కానీ దానికి కూడా అక్కడి బాధిత కుటుంబం అంగీకరించడం లేదని ప్రియా తరపు న్యాయవాది సుభాష్ చంద్రాంకోర్టుకు తెలిపారు. నిమిషా ప్రియను కాపాడేందుకు యెమెన్ షరియా చట్టం ప్రకారం



బాధితురాలి కుటుంబానికి నిమిషా కుటుంబం 8.6 కోట్లు (1 మిలియన్ డాలర్లు)బ్లడ్ మనీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా అక్కడివారి కుటుంబం దానికి ఒప్పుకోవట్లేదన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ యెమెన్‌లో ప్రియా ప్రాణాలు కోల్పోతే అది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రియా న్యాయవాది , అటర్నీ జనరల్ వాదనలు విన్న తర్వాత తదుపరి విచారణ జులై 18కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ప్రియా కేసు పురోగతి గురించి జులై 18న తమకు తెలియజేయాలని కేంద్రం, ప్రియ తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు సూచించింది.

**– ప్రధాని మోదీకి కేరళ సీఎం లేఖ**

మరోవైపు యెమెన్‌లో జైలులో ఉన్న నిమిషా ప్రియను విడుదల చేయడానికి అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోదీని కోరారు కేరళ సీఎం. మార్చి 24, 2025న కేంద్ర విదేశాంగ మంత్రికి గతంలో రాసిన లేఖను జత చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. నిమిషా ప్రియ ప్రాణాలను కాపాడటానికి సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రధానిని పినరయి విజయన్ కోరారు.నిమిషా ప్రియా టోమీ థామస్ ఉరిశిక్షను జులై 16, 2025న నిర్ణయించినట్లు మీడియా ద్వారా తెలిసిందనీ ఇది సానుభూతికి అర్హమైన కేసుగా పేర్కొన్నారు.. నిమిషా ప్రియను నిర్దోషిగా విడుదల చేసి సురక్షితంగా తిరిగి రావడానికి కృషి చేస్తున్న వారం దరికీ కేరళ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు పినరయి విజయన్..

# పాకిస్థాన్‌లో రామాయణ ప్రదర్శన



పాకిస్థానీలే కావడం గమనార్హం. వారి నటనకు ప్రేక్షకుల నుంచి జేజేలు లభించాయి. కరాచీలోని ఆర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ పాకిస్థాన్‌లో ఈ నాటకాన్ని మొదటిసారి ప్రదర్శించారు. ఈ నాటక బృందం రామాయణం సారాంశాన్ని గౌరవిస్తూ, స్థానిక సాంస్కృతిక సందర్భాలకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసింది. సంగీతం, దుస్తుల విషయంలో పాకిస్థానీ శైలిని అనుసరించింది. అయినప్పటికీ, రామాయణం మూల కథను, దాని నీతి సందేశాలను వక్రీకరించకుండా జాగ్రత్త వహించారు. నాటక దర్శకుడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "రామాయణం ఒక సార్వత్రిక కథ, ఇది సరిహద్దులను దాటి అందరినీ ఆకర్షిస్తుంది. మేం ఈ కథను పాకిస్థానీ ప్రేక్షకులకు అందించడం ద్వారా, సాంస్కృతిక వారధిగా దీనిని ఉపయోగించాలని భావించాము" అని తెలిపారు. ఈ నాటకాన్ని ఒక ప్రముఖ విమర్శకుడు "ధైర్యమైన, సమతుల్యమైన ప్రయత్నం" అని అభివర్ణించారు. మరొక విమర్శకుడు, నటనలోని భావోద్వేగ లోతు, దృశ్య సౌందర్యాన్ని కొనియాడారు. ముఖ్యంగా రావణుడి పాత్రధారిని మెచ్చుకున్నారు. పాకిస్థాన్‌లో రామాయణం వంటి హిందూ ఇతిహాసాన్ని ప్రదర్శించడంపై కొందరి నుంచి విమర్శలు కూడా వెల్లువెత్తాయి. "మేము ఎవరినీ రెచ్చగొట్టాలని అనుకోలేదు. కథలు సరిహద్దులను దాటి మనుషులను ఒక్కటిగా చేస్తాయి" అని నాటక నిర్మాతలలో ఒకరు అన్నారు. ఈ నాటకం విజయం తర్వాత, ఈ బృందం లాహోర్, ఇస్లామాబాద్‌లో కూడా ప్రదర్శనలు ఇవ్వాలని యోచిస్తోంది. అంతేకాదు, వారు ఈ నాటకాన్ని అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా దక్షిణాసియా, మధ్యప్రాచ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని భావిస్తున్నారు. దీని ద్వారా పాకిస్థాన్ కళాత్మక సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# అన్నమయ్య జిల్లాలో రక్తమోడిన రోడ్డు

అక్కడికి జెసిబి ను రప్పించి లారీని పైకి లాగి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా రైల్వే కోడూరు మండలం శెట్టిపల్లె గ్రామంలోని హరిజనవాడకు చెందిన వారిగా గుర్తించారు. అయితే చనిపోయిన వారిలో ఒకే కుటుంబానికి చెందినవారు భార్యాభర్త కూడా ఉన్నారు. మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. లారీ డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతదేహాలను రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఏడాదిగా కృషితో గంజాయిని నియంత్రించాం

డ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్లు వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను



ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# తిరుపతి రైల్వేస్టేషన్‌లో అగ్నిప్రమాదం

షన్‌లో దింపిన తర్వాత యార్డ్‌లోకి వెళ్తున్న క్రమంలో ఇంజిన్ వెనుక భాగంలో ఉన్న రైల్వే బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో పక్క ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ జనరేటర్ బోగీలోకి మంటలు వ్యాపించాయి. ఫైర్ ఇంజన్ వచ్చి.. మంటలు పూర్తిగా కాలిపోయింది. రైలు బోగీ పూర్తిగా కాలిపోయింది. ఇక రాయ లసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా కాలిపో యింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. రైల్వేస్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. మరోవైపు ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదం సంభవించగానే.. ఇంజిన్ నుంచి బోగీలను వేరు చేశారు. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయ్యింది.

# మంగళగిరి అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

వాహనాలు ఏపీలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు మంత్రి నారా లోకేష్. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ. 1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ. 1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. మంగళగిరిలో రోడ్లపై గుంతలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వందరోజుల ఛాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలని మార్గనిర్దేశం చేశారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా





స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్‌ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు మంత్రి లోకేష్‌కి మాటిచ్చారు.

# గవర్నర్ పదవికి అశోక్ గజపతిరాజు వన్నె తేవాలి: సీఎం, లోకేష్

సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**– లోకేష్ విషెస్**



గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజును నియమించడం పట్ల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానికి కృతజతలు తెలియజేశారు. అశోక్ గజపతిరాజుకు ఉన్న నీతి, నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, ప్రజల కోసం పరితపించే గుణం గవర్నర్ పదవికి మరింత గౌరవం తెచ్చిపెడతాయని లోకేష్ ట్వీట్ చేశారు. అలాగే అశోక్ గజపతిరాజుకు ఏపీ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు కూడా అశోక్ గజపతిరాజుకు ఫోన్ చేసి అభినందించారు. పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవలో నిబద్ధత ఉన్న నేతకు గౌరవం దక్కిందని యనమల రామకృష్ణుడు ప్రశంసించారు.

# అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన పవన్

నాయకుడు పూసపాటి అశోక్ గజపతి రాజు గారు గోవా గవర్నర్‌గా ఎంపిక కావడం సంతోషకరం. ఆయన తమ అనుభవంతో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలను నిర్వహించి, పదవికి కీర్తి తెస్తారని ఆశిస్తున్నాను" అని పవన్



కల్యాణ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజు రాజకీయ జీవితంలో విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన గవర్నర్‌గా నియామకం కూటమి ప్రభుత్వంలో, తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

# నీ వయస్సు అయిపోయింది

మన గళం డెస్క్ : కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే క్రమంలో వైసీపీ కేడర్‌ను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న మాజీ మంత్రి, ఆ పార్టీ నేత పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం అమరావతిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పేర్ని నానికి కొవ్వు ఎక్కువైందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ పేర్ని నానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అనపర్తిలో చంద్రబాబు నడిచినట్లు 7 కిలోమీటర్లు మీరు నడవగలరా అంటూ పేర్ని నానికి సవాల్ విసిరారు. నీ వయస్సు అయిపోయిందనే మొన్న ఎన్నికల్లో పోటీ చేయలేదంటూ పేర్ని నానికి ఈ సందర్భంగా చురకలంటించారు. తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం కొడాలి నాని, వల్లభనేని వంశీలను పేర్ని నాని ఇరికిస్తున్నాడని విమర్శించారు. బతుకు జీవుడా అంటూ వల్లభనేని వంశీ ఇప్పుడే జైలు నుండి బయటికి వచ్చారన్నారు. రప్పా రప్పా టైటిల్‌తో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో సినిమా తీయుంచు కోవచ్చంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే విద్యుత్ ఉద్యమం

**– హెచ్చరించిన సీపీఎం నాయకులు – స్థానిక విద్యుత్ సౌదా ఎదుట ధర్నా**



మనగళం, కర్నూలు సిటీ : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, లేని పక్షంలో మరో ఉద్యుత్ ఉద్యమం చేపడుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బి నిర్మల హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ మేరకు సోమవారం కర్నూల్ నగరంలోని విద్యుత్ సౌదా ఎదుట ధర్నా చేశారు. వందలాదిమంది ప్రజలతో బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. సీపీఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. 2024 ఎన్నికల కంటే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వ పెద్దలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటను వ్యతిరేకించారని, బాదుడే బాదుడు అని బ్యానర్ పట్టుకుని ప్రజల ముందుకు వచ్చారని గుర్తు చేశారు. స్మార్ట్ మీటర్లు వస్తే పగలగొట్టండి మీ వెంట మేమున్నామంటూ ప్రగల్భాలు పలికారన్నారు. మేము అధికారంలోకొస్తే ఒక్క పైసా కరెంటు చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటుచేయమంటూ ప్రజలకు ఇచ్చిన హామీని విస్మరించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ కంటే మేమేఘనులమనేలా ఏడాది పాలనలో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం వేశారని విమర్శించారు. ప్రజలపై భారం మోపినందునే వైస్ జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపారని, కూటమి సర్కార్ కు అదేగతి పడుతుందని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్థలు తీసుకొచ్చినందునే ఉద్యుత్ ఉద్యమం జరిగిందని, ముగ్గురు కార్యకర్తలు బలిదానం మూలంగా జరిగిన గుణపాఠాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని హచ్చరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఎందుకు మోసపు మాటలు చెప్పారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాడు. స్మార్ట్ మీటర్లు అంటేనే ప్రీపెయిడ్ విధానాన్ని తీసుకురావడం అనేది చాలా స్పష్టమని ఆయన తెలిపారు. ఇప్పటికే కమర్షియల్ కాంప్లెక్స్ లు ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు పెట్టిన చోట ఇప్పుడున్న బిల్లు కంటే రెట్టింపు వస్తున్నాయని, వ్యాపారస్తులతోపాటు ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రజలే భరించేలా భారం మోపడం కూటిమి ప్రభుత్వానికి తగదన్నారు. మీ ఇంటి దగ్గరికి మీటర్ మార్చడం కోసం వస్తే తిరస్కరించండంటూ వారు ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్మాట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని, లేని పక్షంలో ప్రజా సంఘాలతో కలిసి మరో విద్యుత్ ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

రోడ్డుపై బైఠాయింపు : ధర్నాకు అధికారులు స్పందించకపోవంతో సీపీఎం నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ స్పందించింది. స్పందించిన విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియకుండా స్మార్ట్ మీటర్లు పెట్టమని హామీ ఇచ్చారు. ప్రజలు అనుమతిస్తేనే ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో నాయకులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు అలివేలమ్మ, నగేష్, గురు, శేఖర్, విజయ్, నరసింహులు, సుధాకరప్ప, సాయి, బాబా, షరీఫ్, అబ్దుల్లా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో సాగిస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో ఆయన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమం పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు అన్ని పథకాలు అందిస్తామని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో గ్రామం టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఆదోని లో మెగా జాబ్ మేళా



మనగళం, కర్నూలు సిటీ: యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 17వ తేదీన ఆదోనిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జూలై న ఆదోనిలో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా కరపత్రాలను సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆదోని సాయి డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాలో 11 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని, 450 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు.

# పెండింగ్ జీతాలు ఇప్పించండి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో పనిచేసే స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్లకు సంబంధించి 5 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించంచాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు మునిసిపల్ ఆఫీసులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు 5 నెలలుగా జీతాలు ఇవ్వనందున ఆర్థిక ఇబ్బందులో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :18500 జీతం ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు. గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని స్టాండింగ్ కమిటీలో నాలుగు నెలల జీతాలు మంజూరు చేసినా ఇవ్వడానికి కూడా అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రతినిధులు లెటర్ ఇవ్వడం లేదంటూ అధికారులు తప్పించుకుంటున్నారు తప్పా డ్రైవర్లకు న్యాయం చేయాలనే ఆలోచనల లేదని ఆరోపించారు. డ్రైవర్లకు కార్మిక చట్టాలు అమలు చేయవలసిన మున్సిపల్ అధికారులు ప్రైవేటు పెట్టుబడిదారుల కంటే అధ్వానంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రతినిధులు క్లాప్ ఆటోల కంతులు కట్టనిందున బ్యాంకు అధికారులు ఆటోలను తీసుకెళ్లారని, దీంతో కార్మికుల పనిపోయి రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, కార్మికులకు ప్రత్యామ్నయంగా ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.

# అడవిని తలపిస్తున్న దళితవాడ శ్మశాన వాటికలు



మనగళం, కర్నూలు సిటీ: దళిత శ్మశాన వాటికలు అడవులను తలపిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఎస్ జీ కే ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్.జి.కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. కాటికాపరులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా స్మశానాల సర్వేల సందర్భంగా కర్నూలు జిల్లా నగర పరిధిలోని బుధవారపేట,15వ వార్డు శ్మశాన వాటికలను ఎస్.జి.కే.ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్.జి కృష్ణ, ఓల్డ్ సిటీ కేవీపీఎస్ అధ్యక్షులు రెడ్డిపోగు రమణ,స్థానిక కెవిపిఎస్ నాయకులు హిందూ స్మశాన వాటికను పరిశీలించారు. కాటికాపరి కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కాటికాపరులు రంగా, రాజేష్, శ్రీను, మధు నరేష్, శేషు,కేవీపీఎస్ నాయకులు మహేంద్ర,రమేష్ రమేష్ ఈశ్వర్,సూర్య తదితరులు పాల్గొన్నారు. ఎక్కడా లేనటువంటి కుల వ్యవస్థ మన దేశంలో కొనసాగుతూ ఉందని, దళిత సామాజిక తరగతులను అంటరాని వారిగా చూస్తూ ఊరికి చివర ఉంచారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నోసమస్యలను ఎదుర్కుంటూ శవాలను పూడ్చుతున్న కాటికాపరుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. మంత్రి టీజీ భరత్ , బస్తిపాటి నాగరాజు బుధవారపేట హిందూ శ్మశాన వాటిక లో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి రూ. 70 లక్షలు మంజూరు చేశారని, అయినా ప్రయోజనం శూన్యమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నోసమస్యలతో సతమతమవుతున్న కాటికాపరులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, శ్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక కాటికాపరులు రంగా, రాజేష్, శ్రీను, మధు నరేష్, శేషు, కేవీపీఎస్ నాయకులు మహేంద్ర,రమేష్ రమేష్ ఈశ్వర్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కారించాలి

మనగళం, : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్యస్ కు 22 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్టైమ్ రికార్డు ధరకు చేరుకున్న వెండి..!

మనగళం, ఇండియాలో వెండి ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుని గ్రాముకు రూ.115, కిలో గ్రాముకు రూ.1.15 లక్షలకు చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదే. ప్రపంచవ్యాప్తంగా బలమైన పారిశ్రామిక డిమాండ్, గట్టి సరఫరా పరిస్థితులు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గత వారం మెరుగ్గా ఉంది..

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోదీ గత వారంలో వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా రాణించిందని పేర్కొన్నారు. “గత వారం వెండి చాలా వస్తువుల కంటే మెరుగ్గా ఉంది, దేశీయంగా ఆల్ టైమ్ హైని నమోదు చేసింది. %జూవీజుశ%లో 40 డాలర్ల దగ్గర ఉంది” అని ఆయన అన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సరఫరా పరిమితుల మధ్య వెండి బలమైన మార్కెట్ పనితీరును ఈ పెరుగుల సూచిస్తుందని పేర్కొన్నారు.

# కలెక్టరేట్ ను ముట్టడించిన ఏఐవైఎఫ్

**– ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ వినూత్న నిరసన – కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు యత్నం అడ్డుకున్న పోలీసులు**



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కూటమి సర్కార్ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ నాయకులు, యువకులు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్నంగా కాలిపేట్లతో నిరసన తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు కార్యాలయంలోకి వెళ్లేందుకు నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ముళ్ళకంచ అడ్డుగాపెట్టి నిలువరించడంతో కొంతమేర తోపులాట జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంపాద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అలాకాని పక్షంలో నిరుద్యోగ భృతి నెలకు రూ. 3000 రూపాయలు ఇస్తామని అందుకు ప్రణాళిక కూడా సిద్ధం చేశామని బహిరంగంగా ప్రకటించి గద్దెనెక్కి నిరుద్యోగులను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే వేల కోట్లలో ఖర్చవుతుందని, భయమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాకాకుండా గతం మాదిరి ఎన్నికల సమయంలో ఉద్యోగలకు నోటిఫికేషన్లను, నిరుద్యోగ భృతి అమలు అని హడావిడి చేయాలని చూస్తే ఏఐవైఎఫ్ గా ఊరుకునే ప్రసక్తి లేదని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ఏఐటియుసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సి రమేష్ , జిల్లా నాయకులు పెద్దయ్య, అంజిత్ గౌడ్, రాజు, జాఫర్ పటేల్, ఉపేంద్ర, నగర అధ్యక్షులు నాగరాజు , నగర నాయకులు శ్రీకాంత్, అఖిలు, కళాఖర్, మునిస్వామి , రవి, హుస్సేన్ భాష, నాగేశ్వరరావు, బాబ్జి, శివ, నవీన్, ప్రభాకర్, కుమారు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు

**– ఉద్యోగాలు ఇప్పిస్తామనే మోసగాళ్లను నమ్మొద్దు – కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మనగళం, కర్నూలు క్రైం : ఉద్యోగాలు ప్రతిభ, పోటీ పరీక్షల ఆధారంగానే వస్తాయని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ యువతకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు కేటుగాళ్లు మోసగిస్తూనే ఉన్నారని, అలాంటి కేసులు ఎక్కువయ్యాయని, యువతతోపాటు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవధంగా ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. కర్నూలు కొత్తపేట కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమారం ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. బాధితుల నుంచి ఎస్పీ వినతి పత్రాలు స్వీకరించారు. విచారించి న్యాయం చేస్తామని బాధితకు ఎస్పీ హామీ ఇచ్చారు.

మోసపోయాం... న్యాయం చేయండి

వెల్దుర్తి కి చెందిన ప్రశాంత్ బాబు తమను మోసం చేశారని, న్యాయం చేయాలని కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన నాగమణి, నారాయణ, అక్బర్, రాజేష్, సుజాత , వెంటేష్, మద్దిలేటి తదితర బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. విద్యాంజలి 2.0 పథకం క్రింద కర్నూలు, నంద్యాల జిల్లాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఫ్యాకల్టీ , అటెండర్, వంటమనిషి, వాచ్ మెన్, స్వీపర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ. 1 లక్ష కు పై గా 20 మంది నుండి వసూళ్లు చేశారన్నారు. కాస్ ఫౌండేషన్ పేరుతో అపాయింట్ మెంట్ లెటర్స్ ఇచ్చి సంవత్సరం వరకు పని చేయించుకుని జీతం డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని వాపోయారు. కర్నూలు , వెంకటరమణ కాలనీకి చెందిన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని ఇందిరాగాంధీనగర్ చెందిన మహేష్ బాబు ఫిర్యాదు చేశారు. మా అక్క అర్చన రాణి హైదరాబాద్ లో ఉంటుందని, లక్ష్మీ పురం రోడ్డులోని మా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీరామ కాలనీకి చెందిన అనితరాణి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనకు టీబీ సోకిందని వెటర్నీరీ డాక్టర్గా, ఎఈగా విధులు నిర్వహిస్తున్న నా ఇద్దరు కుమారులు ఇంటి నుండి గెంటేశారని కోడుమూరు మండలం, మెరుగు దొడ్డి గ్రామానికి చెందిన హనుమంతు జిల్లా ఎస్పీని ఆశ్రయించాడు. గాలి మరల కంపెనీలో పని చేస్తున్న సంజీవ రెడ్డి , శ్రీనివాస రెడ్డి, దుర్గప్రసాద్ తన భూమిలో తవ్వకాలు చేపట్టారని, ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని ఆస్పరి మండలం, జోహారాపురం గ్రామానికి చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు. తన బైక్ ను ఆపహరించారని బాలాజీ నగర్ చెందిన అన్వర్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా వివిధ సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ విచారించి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు




మనగళం, కర్నూలు క్రైం: ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను కర్నూలు పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా కు చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్హ, షేక్ దాదా పీరా, కడప జిల్లా కు చెందిన చౌడ గండ్ల, నంద్యాల జిల్లా కు చెందిన సుభాన్, షాపీర అనే ఐదు మంది ద్విచక్ర వాహనాలను దోంగలిస్తున్నట్లు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. వీరు కర్నూలు, అనంతపురం, గుంతకల్లు, అన్నమయ్య, హైదరాబాద్ లలో దొంగతనాలకు పాల్పడ్డారని డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి 24 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఐదుగురు ముఠా సభ్యుల్లో ముగ్గురిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మరో ఇద్దరిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. దొంగలించిన వాహనాలకు నకిలీ ఆర్.సీలు తయారు చేసి విక్రయించేవారిని తెలిసిందని, ఈవిషయంపై దర్యాప్తు చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఈకేసుల దర్యాప్తులో విధులు నిర్వహించి పోలీసులను డిఎస్పీ అభినందించి నగదు ప్రోత్సాహకం అందించారు. కార్యక్రమంలో కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, ఎస్సైలు మల్లికార్జున, చంద్ర పాల్గొన్నారు

## డ్వాక్రా సంఘాలకు ట్యాబ్ లు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల





మనగళం, బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బేతంచర్ల మున్సిపల్ పరిధిలోని మెప్మా డ్వాక్రా సంఘాల రిసోర్స్ పర్సన్స్ కు సామ్సంగ్ గెలాక్సీ ఏ9 ప్లస్ టాబ్స్ ను పంపిణీ చేసిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేతంచర్ల మున్సిపల్ పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు సేవలు వేగంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డిజిటల్ విదానాన్ని తెచ్చింది మున్సిపాల్టీల వారీగా మహిళా సంఘాల వివరాలను ఆన్లైన్లో పొందుపరిచేందుకు స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్లకు ఈ టాబ్స్ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ గారు, మెప్మ అధికారులు, రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో సోమవారం రోజు స్థానిక సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోడుమూరు సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది కరెంట్ ఆఫీస్ దగ్గర పార్టీ మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేసి అనంతరం డిప్యూటీ ఇంజనీర్ జి జేషన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్లా మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలపై బారాలు వేయమని కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై విపరీతమైన కరెంటు చార్జీల బారాలు వేస్తున్నారని దాంతోపాటు 23 24 సంవత్సరాల కరెంటు భారాలు ఇప్పుడు సర్దుబాటు , ట్రూ అప్ ప్రజల పైన భారాలు వేసి వసూలు చేస్తున్నారని అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చినాక ఒక మాట మాట్లాడడం సరైనది కాదు అని వారు హెచ్చరించారు. అదేవిధంగా గతంలో యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ గారు మాట్లాడుతూ పొలాల కు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పలగొట్టండి మీకు టిడిపి పార్టీ అండ ఉంటుందని చెప్పి ఈరోజు అధికారంలోకి ఉన్న టిడిపి ప్రభుత్వం దగ్గరుండి స్మార్ట్ మీటర్లను పెట్టించే ప్రయత్నం చేస్తూ ఉందని దీన్ని ప్రజలు అందరూ వ్యతిరేకిస్తున్నారని కాబట్టి స్మార్ట్ మీటర్లను పెట్టాలనే ఆలోచనను విరమించుకోవాలని 2024 25 సంవత్సరంలో ఆధారంగా వసూలు చేసిన సర్దుబాటు ట్రూ అప్ చార్జీలను వెనక్కి ఇవ్వాలని అదేవిధంగా సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్లు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలందరినీ కలుపుకొని రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామనేసి హెచ్చరించారు. సిపిఎం మండల నాయకులు%+.ా% విరన్న.లక్ష్మన్న.గంగాధర్ నాయకులు బాబు.నాగరాజు. మాసూమ్ వలి. పుండరీ.కేబి రమేష్.అర్జున్.గిడ్డయ్య. జగదీష్. కే మునిస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ ఇన్‌కమ్ కోసం ప్రయత్నించే వారి ముందున్న బెస్ట్ ఆప్షన్స్ ఇవే



మనగళం, నేటి జమానాలో ఆర్థిక భద్రత కోసం అనేక మంది సైడ్ ఇన్‌కమ్‌పై దృష్టి పెడుతున్నారు. మంచి ఆదాయాలు ఉన్న వారు కూడా తమకున్న ఖాళీ సమయంలో అభిరుచులను ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. ఆర్థిక భద్రతతో పాటు ఈ ఆదాయంతో చిరకాల కోరికలను కూడా తీర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సైడ్ ఇన్‌కమ్ కోసం ప్రయత్నిస్తున్న వారి ముందున్న ప్రధాన ఆదాయ మార్గాలు ఏవో ఈ కథనంలో తెలుసుకుందాం . ఏదైనా ఒక సబ్జెక్టుపై మీకు పట్టు ఉంటే ఆన్‌లైన్ ట్యూటర్‌గా మంచి ఆదాయం పొందొచ్చు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు మీకు తెలిసిన సబ్జెక్టును బోధించి నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చు. భాషలు మొదలు గణితం, ఫిజిక్స్ వరకూ మీకు నచ్చిన సబ్జెక్టులో ఆన్‌లైన్ ట్యూటర్‌గా మారేందుకు చెగ్, ప్రెప్లీ వంటి వేదికలు అవకాశం కల్పిస్తున్నాయి.సైడ్ ఇన్‌కమ్ కోరుకునే వారు వర్చువల్ అసిస్టెంట్‌గా కూడా మంచి ఆదాయాన్ని పొందొచ్చు. సంస్థలకు అడ్మినిస్ట్రేటివ్ అంశాలు, ఈమెయిల్ మేనేజ్‌మెంట్, షెడ్యూలింగ్, సోషల్ మీడియా వ్యవహారాల్లో సహాయకారిగా ఉంటూ ఆదాయం పొందొచ్చు. మీకున్న నైపుణ్యాలు, అనుభవాన్ని బట్టి సంస్థలు మంచి జీతనాతాలు చెల్లిస్తాయి. ఇలాంటి అవకాశాలు అప్‌వర్క్, ఫైవర్ వంటి వేదికల్లో అందుబాటులో ఉన్నాయి.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



**– రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**

మనగళం, నంద్యాల: ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని, అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు వస్తున్నాయని, ఆర్డీఓలు, తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహసీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం ముగ్గురు సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

తన భూమిని ఇతరులకు ఆన్ లైన్ చేశారు....

తన భూమిని ఇతరులకు ఆన్ లైన్ చేశారని, పరిశీలించి న్యాయం చేయాలని సర్వాయిపల్లె గ్రామరైతు అయ్యన్న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సర్వేనెంబర్ 883 లో 12.08 ఎకరాలను ఇతరులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఇతరులు ఆక్రమించడానికి చూస్తున్నారని జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 420/ఎ నందలి 5.92 విస్తీర్ణంగల తన తండ్రి నుంచి వారసత్వ భూమిని ఇతరులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, పరిశీలించి న్యాయం చేయాలని డోన్ మండలం యాపదిన్నె గ్రామానికి చెందిన మనోహర్ జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించాడు. అదేవిధంగా వివిధ సమస్యలపై బాధితులు వినతి పత్రాలు అందజేశారు.

# ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా.. ఈ తప్పులు మాత్రం చేయకండి..

మనగళం, ప్రస్తుతం ఐటీఆర్ ఫైలింగ్ క్రమంగా కఠినమవుతోంది. ఎందుకంటే ఐటీ శాఖ నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది. కాబట్టి చిన్న పొరపాట్ల వల్ల కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రధానంగా 139(9) కింద అంటూ నోటీసులు వస్తున్నాయి. ఇలా జరిగితే మీ రిఫండ్ ఆలస్యం, జరిమానా వేయడం వంటివి జరుగుతాయి. కాబట్టి దాఖలు చేసే ముందు చిన్న చిన్న తప్పులు చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఐటీఆర్-1 సాధారణ తప్పు

గతంలో మీకు ఏదైనా క్యాపిటల్ గెయిన్స్ ఉంటే ఐటీఆర్-1 ఫారమ్ ఉపయోగించడం సాధ్యం కాదు. కానీ ఇప్పుడు, కొత్త నిబంధనల ప్రకారం, మీ క్యాపిటల్ గెయిన్స్ స్టాక్స్ లేదా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చినవి లేదా రూ. 1.25 లక్షల కంటే తక్కువగా ఉంటే, మీరు ఐటీఆర్-1 ఉపయోగించవచ్చు. ఈ మొత్తం రూ.1.25 లక్షలను మించితే లేదా మీకు క్యారీ ఫార్వర్డ్ లాసెస్ ఉంటే, ఐటీఆర్-1 ఉపయోగించడం చెల్లదు. అలా చేస్తే, మీ రిటర్న్ తప్పుగా పరిగణించబడుతుంది. ఆదాయపు పన్ను శాఖ ఈ తప్పును త్వరగా గుర్తించి, 15 రోజుల్లో సరిచేయమని నోటీసు పంపుతుంది

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

కృత్రిమ మేధతో భవితకు ధీమా

కృత్రిమ మేధ (ఎఐ) అనేది యంత్రాలు మానవులవలే ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్‌ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్‌లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి. కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాన్ని గుర్తించటం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి. ఎఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చితత్వం అనుభవంతోపాటు పెరుగుతుంది. డీప్‌లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది. అది న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనలను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పి) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఎఐ టెక్ట్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్‌ను సృష్టిస్తుంది. (%జతీమ్ఞ్వం ఌశీత్‌వత్%) కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఎఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఎఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్‌వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది. ఎఐ నాలుగు వర్గాలుగా విభజించబడింది: రియాక్టివ్ ఎఐ సమాచారం ఆధారంగా ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది. లిమిటెడ్ మెమరీ ఎఐ గత డేటాను ఉపయోగించి ఊహలు చేస్తుంది. థియరీ ఆఫ్ మైండ్ ఎఐ మానవ భావోద్వేగాలను అర్థం చేసుకునే సైద్ధాంతిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సెల్ఫ్- అవేర్ ఎఐ యంత్రాలకు మానవ స్థాయి స్పృహను ఇవ్వగల సైద్ధాంతిక దశను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ఎఐ సమస్యలను పరిష్కరించడం, పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రశ్నలకు సమాధానమివ్వడం, సూచనలను అందించడం వంటివి చేస్తోంది. 'డ్రాప్‌బాక్స్', 'చాట్‌జిపిటి', 'సౌండ్‌రా' వంటి సాధనాలు మన సమయాన్ని ఎంతగానో ఆదా చేస్తాయి. ఉత్పాదకతను పెంచుతాయి. స్మార్ట్ ఫోన్ అసిస్టెంట్లు, ఇ-కామర్స్ సిఫారసు వ్యవస్థలు, స్వయంచాలక వాహనాలు, మోసం గుర్తింపు, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ పరిశోధనలో ఎఐ ఉపయోగించబడుతోంది. ఎఐ కొత్త విద్యుత్ అని ఆండ్రూ ఎన్జీ పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్, టెక్ట్స్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి రోజువారీ సాధనాల్లో ఎఐ ఇప్పటికే ఉంది.

ఎఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఎఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాలలో ప్రత్యేకంగా ఎఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఎఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేట్‌గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను సైతం విశ్లేషించి, తార్కిక నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్‌లు కస్టమర్ డిమాండ్ మేరకు స్ట్రీమ్‌లైన్ చేస్తాయి. జెపి మోర్గాన్ ఒమ్ని ఎఐ ప్లాట్‌ఫారమ్ ఆర్థిక అంతర్ దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఎఐని అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు.ఎఐ ఆటోమేషన్ 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది. ఆర్థికం, ఇ- కామర్స్, ఆరోగ్య సంరక్షణ, విద్య, బీమా, న్యాయ సేవలు ఇలా అనేక రంగాల్లో ఎఐ వాడకం విస్తరించుకుంటూపోతుంది. గ్రంథాలయలలో ఎఐ వాడకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, జ్ఞాన ప్రాప్యతను విస్తరిస్తుంది. చాట్‌బాట్‌లు కస్టమర్ ను గుర్తించటం, నిర్ధారణ చేసుకోవటం, డేటా పర్యవేక్షణ, ఖర్చు ఆదాలో సహాయపడుతునతున్నాయి. కానీ ప్రస్తుతం అసమర్థమైన స్పందనల కారణంగా మానవ లైబ్రరీయన్‌లను పూర్తిగా రీప్లేస్ చేయలేవు. మనిషికి బహు విధాలుగా ఉపయోగపడే సాధనంగా చెప్పచ్చు. ఎఐ సర్క్యులేషన్, కాటలాగింగ్ వంటి పనులను ఆటోమేట్‌గా చేస్తుంది, 'టెక్ట్ టు -స్పీచ్' ద్వారా సౌలభ్యతను మెరుగుపరుస్తుంది, డేటా విశ్లేషణ, విషయ సేకరణ, విషయ నిర్వహణ, మెటా డేటా ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. లైబ్రరీయన్‌లు ఎఐని గురించిన అవగాహను పెంచుకోవాలి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని లోతుగా పొందాలి. అందుకు వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతులు ఎక్కువగా నిర్వహించాలి. ఎఐ పై ప్రపంచ వ్యాప్తంగా అనేక విధాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో అప్ డేట్ వర్షన్లు గురించి లెబ్రేరియన్స్ ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలి. ఎఐని బాధ్యతాయుతగా ఉపయోగించాలి.

గమనించాల్సిన విషయాలు: ఎఐ ఎల్లప్పుడూ ఖచ్చితమైనది కాదు. ఎఐ పై మానవ తనిఖీ, పర్యవేక్షణ అవసరం. న్యాయ శాస్త్రంలో, పరిశోధనా రంగాలలో దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఎందుకంటే ఇది కొన్ని తప్పుడు సమాచారాన్ని ఉత్పత్తి చేయవచ్చు. దీనికి వేగంగా సమాచారాన్ని తీసుకుని విశేషణ చేస్తుంది. అయితే అది విషయాన్ని నేర్చుకునే సమయంలో తప్పు సమాచారం ఇస్తే దానినే యథాతథంగా నేర్చుకొని తప్పు సమాధానమే మనకు ఇస్తుంది. రఫ్ డ్రాఫ్ట్‌లు, రాయడంలో లోపాల తగ్గిస్తుంది. పదేపదే చేయవలసిన రొటీన్ పునరావృత పనులకు ఎఐ ఉపయోగపడుతుంది. కానీ, అది ప్రస్తుత పరిస్థితుల్లో భావోద్వేగాలను వ్యక్తీకరించలేదు. భవిష్యత్తులో చెప్పలేం. అందుకే దీనికి మానవ స్పర్శ అవసరం. ఎఐ సాక్షరత పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది భవిష్యత్తు కెరీర్‌లకు ఉపయోగపడుతుంది. సామాజిక అభివృద్ధికి అది కీలకం కానుంది. ఎఐని గురించి ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడానికి నిరంతర శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఉంటుంది. లైబ్రరీలు, విద్యా సంస్థలు ఎఐని సమీకరించడం ద్వారా డిజిటల్ సామర్థ్యాన్ని,ఆవిష్కరణలను పెంపొందించగలవు. ఎఐ మన జీవితాలను, పని వాతావరణాన్ని, విద్యను వేగంగా మార్చివేస్తోంది. అలాగే దీనిని బాధ్యతాయుతంగా ఉపయోగించడం ద్వారా మనం భవిష్యత్తును మరింత సమర్థవంతంగా, సమగ్రంగా రూపొందించగలం.

# దేశంలో స్కూల్ ఫీజుల దోపిడీ..?!
## క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ పోస్ట్ వైరల్



మనగళం, ప్రస్తుతం భారతదేశంలో విద్యా ఖర్చులు పైపైకి వెళ్తున్నాయని క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ అన్నారు. ప్రైవేటు స్కూల్స్ పెంచుతున్న ఫీజుల స్థాయి చూస్తుంటే, ఇది ఒక దోపిడీ మాదిరిగా అనిపిస్తోందన్నారు. ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దేశంలో ప్రైవేటు స్కూళ్ల ఫీజులు రోజురోజుకు ఆకాశాన్ని తాకుతున్నాయని క్రిప్టోకరెన్సీ సహ వ్యవస్థాపకుడు ఆశిష్ సింఘాల్ తెలిపారు. బెంగళూరు వంటి నగరాల్లో స్కూళ్లలో మూడో తరగతి విద్యార్థులకే ఏడాదికి రూ. 2.1 లక్షల ఫీజు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇక ఇంటర్నేషనల్ స్కూళ్లలో వీటి ఫీజులు ఇంకా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. తన కుమార్తె కోసం పలు రకాల స్కూల్స్ వెళ్లి తెలుసుకున్నప్పుడు ఈ భారీ ఫీజుల గురించి తెలిసిందన్నారు. ఈ ఫీజులు ఇంజనీరింగ్, డిగ్రీ వంటి ఉన్నత చదువుల కంటే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. ఈ స్కూల్ ఫీజుల పెంపు, దోపిడీ కాకపోతే ఏంటని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. మధ్యతరగతి ఉద్యోగుల్లో జీతం పెరుగుదల గత 10 సంవత్సరాల్లో 0.4% ఉంటే, స్కూల్ ఫీజుల పెరుగుదల మాత్రం 10 నుంచి 30 శాతం వరకు ఉందన్నారు. దీంతో మొత్తం ఇంటి



ఆదాయంలో విద్యా ఖర్చులు 19% అవుతున్నాయని చెప్పారు. మరోవైపు అహ్మదాబాద్‌లో కూడా 4వ తరగతి విద్యార్థులకు సంవత్సర ఫీజు రూ. 1.8 లక్షలుగా ఉందన్నారు. ఇలాంటి ఫీజులు ఉన్న క్రమంలో తల్లిదండ్రుల నుంచి నర్సరీకి ఫీజులు రూపంలోనూ తీసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ విధానం తల్లిదండ్రుల ఇతర ఖర్చులను తగ్గించుకోవడానికి లేదా తమ పొదుపులను ఖర్చు చేయడానికి ఒత్తిడి చేస్తోందన్నారు. అద్దె, రవాణా, పుస్తకాలు, యూనిఫామ్‌ల వంటి ఖర్చులు కూడా ఈ భారాన్ని మరింత పెంచుతున్నాయన్నారు. ఈ ఫీజు విధానాలు కేవలం ఆర్థిక నెలకు రూ. 3వేల వరకు ప్యాకేజీ ధర నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

# నెలకు రూ.10 వేల పెట్టుబడి.. 10 ఏళ్ల తర్వాత ఎంత వస్తుంది, ట్యాక్స్ ప్రయోజనాలు ఏంటి..



మనగళం, మీరు గ్యారంటీడ్ సేవింగ్స్ కోసం ప్లాన్ చేస్తున్నారా. అలాంటి వారి కోసం జీవన్ ఉత్సవ్ పాలసీ ఉంది. దీనిలో మీరు మీ స్థాయిని బట్టి నెలకు ఎంతో కొంత ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఈ స్కీంలో ఇన్వెస్ట్ చేయడం వల్ల ట్యాక్స్ ప్రయోజనాలు కూడా లభిస్తాయి. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ స్కీంలో మీరు ప్రతి నెల రూ. 10,000 చొప్పున 10 ఏళ్లపాటు ఇన్వెస్ట్ చేస్తే, రిటైర్మెంట్ సమయానికి మీకు దాదాపు రూ. 63.6 లక్షలు లభిస్తాయి. ఇక్కడ మీరు 10 ఏళ్లలో చెల్లించేది కేవలం రూ. 12 లక్షలు మాత్రమే. కానీ మీకు వచ్చేది మాత్రం దాదాపు ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుంది.

ప్రతి సంవత్సరం కూడా..

మీరు 30 ఏళ్ల వయసులో జీవన్ ఉత్సవ్ పాలసీ తీసుకుంటే, మీరు ప్రతి సంవత్సరం రూ. 1.2 లక్షలు చెల్లించి 10 ఏళ్లలో రూ. 12 లక్షలు చెల్లిస్తారు. 11వ సంవత్సరం నుంచి, ప్రతి సంవత్సరం దాదాపు రూ. 3.5 లక్షల వరకు ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ పొందవచ్చు. లేదా ఒకేసారి కూడా మీ అవసరాన్ని బట్టి మొత్తం డబ్బును తీసుకోవచ్చు. మొత్తం లైఫ్ టైమ్‌లో ఈ ఇన్‌కమ్ వల్ల రాబడిగా రూ. 60 లక్షల కన్నా ఎక్కువ వస్తుంది.

జీవన్ ఉత్సవ్ పాలసీ అంటే ఏంటి?

జీవన్ ఉత్సవ్ అనేది ఒక గ్యారంటీడ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవింగ్స్ ప్లాన్. దీని ప్రత్యేకత ఏంటంటే, ఇది ఒక నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ పాలసీ. అంటే, ఇది షేర్ మార్కెట్ మీద ఆధారపడదు. అలాగే లాభాల్లో పాలసీహోల్డర్‌కు వాటా ఉండదు. కానీ, దీనిలో గ్యారంటీడ్ ఇన్‌కమ్ ఉంటుంది. అంటే మీరు పెట్టే డబ్బుకి నిర్ణీత శాతం రాబడి వస్తుంది.

ఇది ట్యాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కింద వస్తుందా?

ఈ పాలసీ కోసం చెల్లించిన ప్రీమియంలు, రైడర్ ప్రీమియంలతో సహా, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 కింద పన్ను మినహాయింపుకు అర్హత కలిగి ఉంటాయి. సెక్షన్ 80 కింద ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు మినహాయింపు పొందవచ్చు. ఈ మినహాయింపు పొందాలంటే, వార్షిక ప్రీమియం సొమ్ము అసలు మొత్తంలో 10% కంటే తక్కువగా ఉండాలి.

సెక్షన్ 10 కింద..

ఈ పాలసీ కింద చెల్లించబడే డెత్ బెనిఫిట్ (పాలసీదారు మరణం సంభవించినప్పుడు చెల్లించబడే మొత్తం) సెక్షన్ 10 కింద పూర్తిగా పన్ను రహితంగా ఉంటుంది. అదే విధంగా, సర్వైవల్ బెనిఫిట్స్ (రెగ్యులర్ ఇన్‌కమ్ బెనిఫిట్ లేదా ఫ్లెక్సీ ఇన్‌కమ్ బెనిఫిట్) కూడా సెక్షన్ 10 కింద పన్ను రహితంగా ఉంటాయి. కానీ ఇది కొన్ని షరతులకు లోబడి ఉంటుంది.

# ప్రపంచ ధనవంతుల్లో 12వ స్థానం.. కానీ ఎక్కడున్నాడో అంతుచిక్కని రహస్యం..

మనగళం, ఇన్నాళ్లూ మిస్టరీగానే ఉన్న బిట్ కాయిన్ వ్యవస్థాపకుడు సటోషి నకమోటో ఇప్పుడు ప్రపంచంలో అత్యంత 12వ ధనవంతుడిగా మారారు. అయితే, ఆయన నిజంగా ఎవరు అన్నది ఇప్పటికీ ఎవరికీ తెలియదు. సటోషి నకమోటో అనే పేరు 2008లో బిట్‌కాయిన్ వైట్‌పేపర్‌ను విడుదల చేసిన వ్యక్తి. 2009లో మొదటి బిట్‌కాయిన్ బ్లాక్‌ను మైనింగ్ చేసిన తర్వాత, ఈ అనామక ఆవిష్కర్త క్రమంగా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందారు. కానీ 2011 తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించలేదు. అప్పటి నుంచి ఆయన ఎవరన్నది ఓ మిస్టరీగానే మిగిలిపోయింది. ఇటీవల బిట్‌కాయిన్ విలువ ప్రకారం నకమోటో వద్ద సుమారు 1.096 మిలియన్ బిట్‌కాయిన్లు ఉన్నట్టు ఓ నివేదిక అంచనా వేసింది. ఇవి ప్రస్తుతం దాదాపు 128.92 బిలియన్ల (రూ. 1,10,83,00,90,89,284) విలువ కలవు. ఆయన సంపద ఇప్పుడు మైకెల్ డెల్ (124.8 బిలియన్) కంటే ఎక్కువగా ఉంది. ఈ రహస్య వ్యక్తి గుర్తింపు గురించి అనేక ఊహాగానాలు తలెత్తాయి. సాఫ్ట్‌వేర్ డెవలపర్ హాల్ ఫిన్నీ, కంప్యూటర్ సైంటిస్ట్ నిక్ స్జాబో, ఎలాన్ మస్క్, జాక్ డోర్సీ వంటి ప్రముఖుల పేర్లు ఈ సందర్భంగా వినిపించాయి. కానీ వారంతా ఈ ఆరోపణలను ఖండించారు. సటోషి నకమోటో గుర్తింపును కనుగొనేందుకు అనేక దర్యాప్తులు జరిగాయి. డాక్యుమెంటరీ మనీ ఎలక్ట్రిక్: ది బిట్‌కాయిన్ మిస్టరీలో పీటర్ కె టాడ్ అనే వ్యక్తిని నకమోటోగా దర్శకుడు కల్లెన్ హెూబాక్ గుర్తించే ప్రయత్నం చేశాడు. కానీ అతను కూడా దానిని తోసిపుచ్చాడు. నకమోటో 2011 వరకు ఆన్‌లైన్‌లో కొంతమందితో సంభాషించినట్లు న్యూయార్క్ పోస్ట్ తెలిపింది. అతను జపాన్‌లోని 37 ఏళ్ల వ్యక్తిగా, యూకే డేలైట్ అవర్స్‌లో ఆన్‌లైన్‌లో కనిపించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. బెంజమిన్ వాలెస్ తన ది మిస్టీరియస్ మిస్టర్ నకమోటో పుస్తకంలో నకమోటోను ఉనికిలో ఉండకపోవచ్చు లేదా ఉండవచ్చు అనే రహస్య వ్యక్తిగా అభివర్ణించాడు. 2008లో నకమోటో ఒక ప్రయోగాత్మక డబ్బును సృష్టించిన సాధారణ కోడర్‌గా ఉండగా, 2022 నాటికి బిట్ కాయిన్ ప్రపంచంలో 9వ అత్యంత విలువైన ఆస్తిగా మారింది. టెస్లాను అధిగమించి మెటా కంటే ఎక్కువ విలువను సాధించింది. సటోషి నకమోటో గుర్తింపు రహస్యంగా ఉన్నప్పటికీ, అతని ఐటీ రంగంలోని సహకారాన్ని గౌరవించేందుకు హంగేరీలోని బుడాపెస్ట్‌లోని గ్రాఫిసాఫ్ట్ పార్క్‌లో ప్రపంచంలోనే మొదటి సటోషి నకమోటో విగ్రహం నిర్మించబడింది. సటోషి లింగం, జాతి, వయస్సు, ఎత్తు మాకు తెలియదు కాబట్టి, ఈ విగ్రహం సాధారణ మానవ ఆకృతిని సూచిస్తుందని %ఙ్ఘబమాటూఞ్శీంప్త్రఌ.ఌశీఎ% తెలిపింది. ఈ విగ్రహం బిట్‌కాయిన్ లోగోతో ఓ డ్రెస్ ధరించినట్లుగా తయారు చేయబడింది. ముఖం కాంస్యం-అల్యూమినియం మిశ్రమంతో రూపొందించబడింది. హంగేరియన్ శిల్పులు గెర్గెలీ రేకా, తమాస్ గిల్లీ ఈ విగ్రహాన్ని రూపొందించారు.

# మూత్రం రంగు మారి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

మనగళం, : మీ చేతులు - కాళ్ళలో అకస్మాత్తుగా వాపు కనిపించినా.. లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో ఉంటే అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. ఈ సంకేతాలను అర్థం చేసుకోవడం.. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. మీ చేతులు - కాళ్ళలో అకస్మాత్తుగా వాపు రావడం ప్రారంభిస్తే లేదా మూత్రం రంగు సాధారణం కంటే ముదురు రంగులో కనిపిస్తే, దానిని తేలికగా తీసుకోవడం ప్రమాదకరం. ఈ లక్షణాలు తీవ్రమైన మూత్రపిండాల సమస్యను సూచిస్తాయి. వాస్తవానికి, మూత్రపిండాలు (కిడ్నీలు) సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో నీరు, విషపూరిత పదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం మొదట చేతులు, కాళ్ళ వాపు, మూత్రం రంగుపై కనిపిస్తుంది. సాధారణ పరిస్థితులలో, మూత్రపిండాలు శరీరం నుండి విషపూరిత మూలకాలను, అదనపు నీటిని తొలగిస్తాయి. కానీ అది సరిగ్గా పనిచేయలేనప్పుడు, ఈ లక్షణాలు క్రమంగా బయటపడతాయి.. ఎక్కువ కాలం వీటిని విస్మరిస్తే ప్రమాదకరంగా మారుతుంది. మూత్రపిండాలు మన శరీరాన్ని వడపోత వ్యవస్థగా చేస్తాయి. ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మూత్రం ద్వారా విష పదార్థాలను తొలగిస్తుంది. ఈ అవయవం సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరంలో విష పదార్థాలు, నీరు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఇది వాపు, అధిక రక్తపోటు, బలహీనత వంటి సమస్యలకు దారితీస్తుంది. మూత్రపిండాల వ్యాధి మూత్రాన్ని మాత్రమే కాకుండా మొత్తం శరీరం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది ఎముక బలాన్ని తగ్గిస్తుంది.. రక్తహీనతకు కారణమవుతుంది.. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. వ్యాధి తీవ్రమైతే, వ్యక్తి డయాలసిస్ చేయించుకోవలసి ఉంటుంది లేదా మూత్రపిండ మార్పిడి కూడా అవసరం కావచ్చు. అందువల్ల, వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు వర్మ వివరిస్తూ.. మూత్రపిండాల వ్యాధి



నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని.. దాని లక్షణాలు ప్రారంభంలో చాలా సాధారణం అనిపించవచ్చని పేర్కొన్నారు.. తరచుగా ప్రజలు వాటిని అలసట, నిర్జలీకరణం లేదా బలహీనతగా భావించి విస్మరిస్తారు. కానీ మీరు ఈ లక్షణాలను తీవ్రంగా తీసుకుంటే, సకాలంలో చికిత్స సాధ్యమవుతుంది. చేతులు, కాళ్ళు, ముఖంలో వాపు అత్యంత సాధారణ లక్షణం. దీనితో పాటు, మూత్రం రంగు నల్లబడటం, నురుగుతో కూడిన మూత్రం లేదా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సిన అవసరం ఉన్నట్లు అనిపించడం కూడా సంకేతాలు.. అని తెలిపారు.

# జీలకర్ర నీరు తాగితే బరువు తగ్గుతుందా..?



మనగళం, : ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఉరుకులు పరుగుల జీవితం.. పని ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం.. ఇవన్నీ మనం అనారోగ్యం బారిన పడేలా చేస్తున్నాయి.. ముఖ్యంగా చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అధికంగా బరువు పెరగడం వల్ల.. కొలెస్ట్రాల్ పెరగడంతో బీపీ, గుండె జబ్బులు లాంటి ప్రమాదకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల మధ్య.. చాలా మంది బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో.. బరువు తగ్గడానికి కొత్త డీటాక్స్ వాటర్ లేదా హెూం రెమెడీ లాంటివి రీల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.. వీటిని మీ శరీర అవసరాలు తెలియకుండా మీ ఆహారంలో ఏదైనా చేర్చుకోవడం ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. బరువు తగ్గడంపై ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ఏదో ఒక ఇంటి నివారణ వైరల్ అవుతోంది. ముఖ్యంగా బరువు తగ్గడంపై తయారు చేసిన రీల్స్ లక్షలాది సార్లు వీక్షించబడుతున్నాయి.. అలాగే చాలా మంది షేర్ చేస్తున్నారు.. అలాంటి ఇంటి నివారణల్లో ఒకటి ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల ఊబకాయం వేగంగా తగ్గుతుందని, జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుందని.. బొడ్డు కొవ్వు తగ్గుతుందని చెప్పబడుతోంది. కానీ ఈ వాదనలో ఏదైనా నిజం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది? దీనిపై వైద్య శాస్త్రం ఏమి చెబుతుంది? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రీల్స్‌లో, ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగడం వల్ల బరువు త్వరగా తగ్గుతుందని చెబుతున్నారు. లక్షలాది మంది ఆలోచించకుండానే ఇలాంటి ఇంటి నివారణలను తీసుకోవడం ప్రారంభిస్తారు.. కానీ ఇవి నిజంగా ప్రభావవంతంగా ఉన్నాయా లేదా ప్రదర్శనలో భాగమేనా అనే ప్రశ్న తలెత్తుతుంది

# ఈ ఫుడ్స్‌ను ఇలా తింటున్నారా.?

మనగళం, : ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవడం చాల అవసరం. శరీరం పనితీరు బగుండాలంటే విటమిన్లు, ప్రోటీన్లు , కాల్షియం, మినరల్స్ పుష్కలంగా ఉన్న ఆహారాలు తీసుకోవాలి. ఈ పోషకాలు ఎన్నో ఆహారాలు, పానీయాలు తీసుకోవడం ద్వారా లభిస్తాయి. వీటి కోసం వైద్యులు, ఆరోగ్య నిపుణులు ఎప్పుటికప్పుడు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ప్రజలకు సిఫార్సు చేస్తున్న. అయితే మనం ప్రతిరోజూ తినే కొన్ని ఆహారాలు ఆరోగ్యానికి హాని చేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యంగా కనిపిస్తున్నా కొన్ని పదార్థాలు నెమ్మదిగా మన శరీరానికి హాని కలిగిస్తుంటాయి. పాలకూర: ఇటీవల జరిగిన సర్వేలో ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యే ఆహారాలు ఎన్ని ఉన్నాయి. ఏవున్నాయో అని తెలుసుకున్నారు. ఇందులో పాలకూర నంబర్ వన్ ప్లేస్ లో ఉంది. కాబట్టి తినే ముందు శుభ్రంగా కడుక్కోవడం మంచిది. గుడ్లు: కోడి గుడ్డుపై అతుక్కుపోయి కొన్ని క్రిములు ఉన్న కారణంగా వాటిని అలాగే తీసుకుంటే రోగాల బారిన పడే ఛాన్స్ ఉంటుంది. ఇవి కడుపులోకి చేసితే సాల్మొనెల్లా ఇన్ఫెక్షన్ కలించవచ్చు. పిల్లలు, వృద్ధులు, బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వారు ముఖ్యంగా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అందుకే గుడ్లు కడిగిన తర్వాతే తినాలి. చికెన్: మాంసంలో క్యాంపిలోబాక్టర్ అనే బ్యాక్టీరియా కలిగి ఉంటుంది. ఏది జ్వరం, జీర్ణశయాంతర సమస్యలు కారణమవుతుంది. చికెన్ కిదిగినప్పటికీ ఈ బ్యాక్టీరియా ఇంకా మిగిలి ఉంటుంది. ఉందుకే పచ్చి చికెన్‌ను బాగా కడగాలి ఉపయోగించాలి. చికెన్‌ను కట్ చేసిన వెంటనే కట్టింగ్ బోర్డులు,




కత్తులను శుభ్రంగా కడగాలి. ట్యూనా చేప: డీఫ్రాస్ట్ చేసిన చేపల స్టోర్ చేసినప్పుడు జాగ్రత్త వహించకుంటే స్కాంబ్రోటాక్సిన్ అనే టాక్సిక్ ప్రొటీన్ ఏర్పడుతుంది.

# త్వరలో ఆపిల్ ఐఫోన్ 17ఈ విడుదల




మనగళం, : 17ఈలో జ2 మోడెమ్‌ని చేర్చే అవకాశం కూడా ఉంది. అయితే ఈ టెక్నాలజీ ఐఫోన్ 18తో ప్రారంభమయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఐఫోన్ 17ఈ విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ దీనిపై ఎన్నో రకాల పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఆపిల్ త్వరలో తన కొత్త బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ ఐఫోన్ 17 ఈ ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఇది వచ్చే ఏడాది 2026 వసంత కాలంలో మార్కెట్లోకి విడుదల కానున్నట్లు తెలుస్తోంది. నివేదికల ప్రకారం.. ఈ మోడల్ ఆపిల్ గత సంవత్సరం విడుదలైన మోడల్ కంటే మెరుగైనదిగా ఉండే అవకాశం ఉంటుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. ఐఫోన్ 16 ఈ తర్వాత ఐఫోన్ 17 ఈ ప్రవేశం గురించి వినియోగదారులు, టెక్ పరిశ్రమలో మరింత చర్చ మొదలైంది. ఐఫోన్ 17 ఈ ఆపిల్ తాజా ఈ 19 చిప్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ఇది ఐఫోన్ 16 ఈ లో కనిపించే ప్రస్తుత ఈ 18 చిప్ నుండి అప్‌గ్రేడ్ పొందినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భవిష్యత్తులో ఆపిల్ ఇంటెలిజెన్స్ అప్‌డేట్‌ల కోసం దీనిని రూపొందిస్తున్నట్లు సమాచారం. దీని డిజైన్ పెద్దగా మారదు. ఫేస్ ఐడితో సింగిల్ 48వీూ కెమెరాతో వస్తున్నట్లు పుకార్లు ఉన్నప్పటికీ,ూ19 ప్రాసెసర్‌ను చేర్చడం గణనీయమైన మెరుగుదలను సూచిస్తుంది. 17ఈ లో జ2 మోడెమ్‌ని చేర్చే అవకాశం కూడా ఉంది. అయితే ఈ టెక్నాలజీ ఐఫోన్ 18తో ప్రారంభమయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఐఫోన్ 17ఈ విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ దీనిపై ఎన్నో రకాల పుకార్లు వ్యాపిస్తున్నాయి. లాంచ్ దగ్గర పడుతున్న కొద్దీ లీక్‌లు, పుకార్లు ఎక్కువైపోతున్నాయి. అయితే ఈ మోడల్ డిస్‌ప్లే ఐఫోన్ 14 డిస్‌ప్లేలాగా ఉండే అవకాశం ఉందని లీకుల ద్వారా తెలుస్తోంది.

# యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ మూసివేత..!




మనగళం, : ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి. యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హెూమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ తదితర కొత్త టూల్స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.


# ఎయిర్‌టెల్ మీకో భారీ ఆఫర్.. అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు..!

మనగళం : మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రెండు లక్షల.

భారతి ఎయిర్‌టెల్ భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీలలో ఒకటి. ప్రీపెయిడ్-పోస్ట్‌పెయిడ్ సేవలతో పాటు, కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను కూడా అందిస్తుంది. మీరు మొబైల్ రీఛార్జ్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లు లేదా రీఛార్జ్‌పై చాలా ఆదా చేయాలనుకుంటే అద్భుతమైన ఆఫర్ అందిస్తోంది. ప్రతి రీఛార్జ్‌పై 25 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చాలా మంది వినియోగదారులకు తెలియదు. ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యంతో ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్డు ప్రత్యేకత ఏమిటంటే, రీఛార్జ్‌ల వంటి యుటిలిటీ చెల్లింపులపై మీరు బంపర్ క్యాష్‌బ్యాక్ పొందుతారు. మీరు ఎయిర్‌టెల్ రీఛార్జ్‌లపై ఆదా చేయాలనుకుంటే ఈ కార్డ్ మీకు సరైన ఎంపిక అవుతుంది. దీనితో ఇతర కంపెనీల రీఛార్జ్‌లపై కూడా డిస్కౌంట్లు అందిస్తోంది.

25 శాతం క్యాష్‌బ్యాక్ : ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ సహాయంతో సబ్‌స్క్రైబర్లు రీఛార్జ్ చేసుకోవాలి. అలాగే ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో చెల్లిస్తే ఎయిర్‌టెల్ సేవలకు రీఛార్జ్ చేయడం ద్వారా ఫ్లాట్ 25 శాతం క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో ఇతర రీఛార్జ్‌లపై 10 శాతం క్యాష్‌బ్యాక్ ప్రయోజనం కూడా అందిస్తోంది. ఈ క్యాష్‌బ్యాక్ 60 రోజుల్లో ప్రాసెస్ చేయబడుతుంది. అలాగే నేరుగా క్రెడిట్ స్టేట్‌మెంట్‌లో భాగం అవుతుంది.

క్రెడిట్ కార్డ్ ప్రత్యేకత : స్విగ్గీ-జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపు చేస్తే కస్టమర్‌లు 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. దీని సహాయంతో పెట్రోల్, డీజిల్‌పై కూడా 1 శాతం సర్‌ఛార్జ్ కూడా మాఫీ అవుతుంది. ఈ విధంగా రీఛార్జ్‌పై పొదుపు చేయడమే కాకుండా మీరు ఫుడ్ డెలివరీ, కిరాణా షాపింగ్‌లో




కూడా డబ్బు ఆదా చేయవచ్చు. మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే మీరు ఈ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా మీరు సులభంగా రూ.500 కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు.

# టీసీఎసలో జీతాల పెంపు ఇప్పట్లో ఉండకపోవచ్చు..!

మనగళం, : జీతాల పెంపుపై ఐటీ దిగ్గజం టీసీఎస్ నోరు మెదపడం లేదు. జీతాల పెంపు ముఖ్యమైన విషయమే అయినా, లాభాలతో కూడిన అభివృద్ధి అంతకంటే ముఖ్యమని కంపెనీ సీఎఫ్ఓ సమీర్ సెక్సారియా తేల్చి చెప్పారు. దీంతో టీసీఎసలో జీతాల పెంపు ఎప్పుడు జరుగుతుందనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. సాధారణంగా టీసీఎసతో సహా ప్రధాన ఐటీ కంపెనీలు ఏటా ఏప్రిల్ నుంచి జీతాల పెంపు అమలు చేస్తాయి. అయితే ఈ సంవత్సరం ఏ ప్రధాన ఐటీ కంపెనీ కూడా జీతాల పెంపు గురించి ప్రకటించలేదు. ఎందుకంటే..? : అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇతర కారణాలతో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో టీసీఎస్ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కేవలం ఆరు శాతం పెరిగింది. మార్చి త్రైమాసికం సైతం కంపెనీకి పెద్దగా కలిసి రాలేదు. దీంతో ఏప్రిల్ నుంచి అమలు చేయాల్సిన వార్షిక జీతాల పెంపు పక్కన పడింది. 'టీసీఎసలో జీతాలు పెంపు అరుదుగా మాత్రమే వాయిదా పడుతుంది, తిరిగి జీతాల పెంపునకు వెళ్లడమే నా ప్రాధాన్యత' అని సీఎఫఓ చెప్పడం విశేషం. దీంతో టీసీఎసలో జీతాల పెంపు ఇప్పట్లో ఉండకపోవచ్చని భావిస్తున్నారు. లాభాలకూ గండి: ప్రస్తుతం దేశీయ ఐటీ కంపెనీలు అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలకు తోడు, ట్రంప్ సుంకాల పోటు పరిశ్రమను భయపెడుతోంది. ప్రధాన మార్కెట్లయిన అమెరికా, ఐరోపా నుంచి కొత్త ప్రాజెక్టులు పెద్దగా రావడం లేదు. వచ్చినా అరకొర ప్రాజెక్టులే. దీనికి తోడు




చాలినంత ఏఐ నైపుణ్యాలున్న నిపుణులు దొరక్క, అనేక కంపెనీలు ఉన్న ప్రాజెక్టులనే సక్రమంగా పూర్తి చేయలేకపోతున్నాయి. టీసీఎసని కూడా ఇవే సమస్యలు వేధిస్తున్నాయి. దీంతో జూన్ త్రైమాసికంలో 24.5 శాతానికి పడిపోయిన స్థూల లాభాన్ని మళ్లీ 26 నుంచి 28 శాతానికి పెంచడమే తమ ముందున్న ప్రాధాన్యత అని సెక్సారియా స్పష్టం చేశారు.

# హరిత ఇంధనంపై ఎన్‌ఎల్‌సీ ఇండియా రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడులు

మనగళం, : ప్రభుత్వ రంగంలోని ఎన్‌ఎల్‌సీ ఇండియా పెద్ద ఎత్తున వ్యాపార కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇందుకోసం 2030 నాటికి రూ.1.25 లక్షల కోట్లు ఖర్చు చేయనుంది. కంపెనీ ఎండీ, సీఈఓ మోటుపల్లి ప్రసన్న కుమార్ పీటీఐ వీడియోసకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. దీంతో తమ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుత 6,700 మెగావాట్ల నుంచి 2030 నాటికి 20,000 మెగావాట్లకు చేరుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో కంపెనీ ఖర్చు చేసే రూ.1.25 లక్షల కోట్లలో రూ.65,000 కోట్లు పునరుత్పాదక, హరిత ఇంధన ప్రాజెక్టులపై ఖర్చు చేస్తామన్నారు. మిగతా రూ.60,000 కోట్లలో రూ.45,000 కోట్లు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం, మిగతా రూ.15,000 కోట్లు గనుల అభివృద్ధి కోసం ఖర్చు చేయబోతున్నట్టు ఆయన చెప్పారు. పునరుత్పాదక, హరిత ఇంధన ప్రాజెక్టులపై చేసే రూ.65,000 కోట్ల ఖర్చులో రూ.15,000 కోట్లు బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయబోతున్నట్టు వెల్లడించారు.

ఇతర ముఖ్యాంశాలు : తెలంగాణకు 200 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సరఫరా ఒప్పందంపై సంతకాలు. అంతర్గత వనరులు, దేశ, విదేశీ రుణాలు, ఐపీఓ ద్వారా విస్తరణ ప్రాజెక్టులకు నిధుల సమీకరణ. ఈ ఆర్థిక సంవత్సరంలోనే అనుబధ సంస్థ ఎన్‌ఎల్‌సీ ఇండియా రెన్యూవబుల్స్ లిమిటెడ్ (ఎన్‌ఐఆర్‌ఎల్) ఐపీఓ. ఎన్‌ఐఆర్‌ఎల్ ప్రాజెక్టుల్లో రూ.3,720 కోట్ల పెట్టుబడులకు సూత్రప్రాయ ఆమోదం. మాలిలో లిథియం ఖనిజ ప్రాజెక్టు కోసం రష్యా కంపెనీలో ఈక్విటీ వాటా. కాంగోలో కాపర్, కోబాల్ట్ ఖనిజ గనుల కోసం చర్చలు.



మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# ఒకప్పుడు టీవీ యాంకర్... ఆ తర్వాత హీరోయిన్ గా సక్సెస్..!



మనగళం, : ఈ హీరోయిన్ ఒకప్పుడు టీవీ యాంకర్ గా కెరీర్ ప్రారంభించింది. మోడలింగ్ లోనూ సత్తా చాటింది. ఆ తర్వాత హీరోయిన్ గానూ సక్సెస్ అయ్యింది. ప్రస్తుతం మన దేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటోన్న హీరోయిన్లలో ఈ అందాల తార కూడా ఒకరు. కేరళలోని ఒక మారుమూల గ్రామంలో పుట్టింది. నటనపై ఉన్న ఆసక్తి తో అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని హీరోయిన్‌గా సక్సెస్ అయ్యింది. దక్షిణాదిలోనే టాప్ హీరోయిన్ అవుతుందని బహుశా ఆమె కూడా ఊహించి ఉండకపోవచ్చు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతోంది. గతంలో తన రెమ్యునరేషన్ కారణంగా పలు సార్లు వార్తల్లో నిలిచిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మరోసారి అదే విషయంతో హాట్ టాపిక్ గా మారింది. స్టార్ హీరోలతో సినిమాలు చేస్తోన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ. 10 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ఒక 50 సెకెన్ల ప్రకటనలో నటించిడానికి ఆమె రూ. 5 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఒక వార్త బాగా వైరల్ అవుతోంది. అంటే సెకనుకు అక్షరాలా రూ. 10 లక్షలు అన్నమాట. ఇలా రికార్డు రెమ్యునరేషన్ తో వార్తల్లో నిలిచిన ఆ హీరోయిన్ మరెవరో కాదు లేడీ సూపర్ స్టార్ నయన తార. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉంటోన్న నయన తార అరుదుగా మాత్రమే ప్రకటనల్లో నటిస్తోంది. అయితే ఇటీవల, 50 సెకన్ల టాటా స్కై ప్రకటనలో నటించడానికి ఆమె రూ. 5 కోట్లు పారితోషికం తీసుకున్నట్లు నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ యాడ్ షూట్ రెండు రోజుల పాటు జరిగిందని సమాచారం. ప్రస్తుతమున్న స్టార్ హీరోలు కూడా ఒక్క యాడ్‌కు ఇంత రెమ్యునరేషన్ తీసుకోరు. కానీ నయనతార మాత్రం తన రికార్డు రెమ్యునరేషన్ తో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. నయన తార ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా భాగం పూర్తయ్యింది. దీంతో పాటు పలు క్రేజీ ప్రాజెక్టులు కూడా ఈ ముద్దుగుమ్మ చేతిలో ఉన్నాయి.

# ఆ సినిమా కోసం కేవలం పది రోజుల్లో పది కిలోల బరువు తగ్గిన శింబు



మనగళం, : తమిళ సినీ పరిశ్రమలో తన టాలెంట్‌తో ఎంతగానో ఆకట్టుకుంటున్న నటుడు శిలంబరసన్ అలియాస్ శింబు. కొన్నేళ్ల క్రితం వరకూ వ్యక్తిగత వివాదాలతో, కెరీర్ లో అంతగా ఎదగలేకపోయాడు. ఇప్పుడు మాత్రం తన దృష్టి అంతా సినిమాలపై ఉంచుతూ చాలా డెడికేషన్‌తో వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాడు. తాజాగా శింబు, పేరున్న దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. గతంలో ధనుష్‌తో కలిసి వడ చెన్నై వంటి కల్ట్ క్లాసిక్‌ను తెరకెక్కించిన వెట్రిమారన్, అదే బ్యాక్‌డ్రాప్‌తో శింబు కోసం కొత్త కథను సిద్ధం చేశాడు. ఈ సినిమా కోసం వెట్రిమారన్, వడ చెన్నై రైట్స్‌ను కూడా ధనుష్ నుంచి అధికారికంగా తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఆసక్తికర అంశం ఏంటంటే, ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు కేవలం 10 రోజుల్లో 10 కిలోల బరువు తగ్గాడు! ఇప్పటికే 'థగ్ లైఫ్'లో నాజూకు లుక్‌లో కనిపించిన శింబు, ఇప్పుడు వెట్రిమారన్ సినిమాలో మరింత బక్కగా కనిపించనున్నాడట. పాత్ర డిమాండ్ చేయడంతో శింబు కష్టపడి బరువు తగ్గాడు. శింబు బరువు సినిమాలోని పాత్రల కోసం తరచుగా మారుతూనే ఉంటుంది. కొన్ని పాత్రల కోసం బరువు పెరిగితే, మరికొన్నింటి కోసం బరువు తగ్గుతాడు. ఉదాహరణకు, 'మానాడు' సినిమా కోసం దాదాపు 30 కేజీల బరువు తగ్గాడు. మరొక సినిమా కోసం 13 కేజీలు తగ్గినట్టు సమాచారం.. అయితే, కొన్ని పాత్రల కోసం బరువు పెరిగే అవసరం కూడా ఉంటుంది, ఉదాహరణకు, 'అన్బానవన్ అసరాదవన్ అడంగదవన్' సినిమాలో ఒక వృద్ధుడి పాత్ర కోసం బరువు పెరిగారు. ఇప్పుడు వెట్రిమారన్ సినిమా కోసం ఏకంగా 10 కేజీల బరువు తగ్గాడు. చిత్రంలో శింబు పాత్ర అత్యంత నేచురల్‌గా ఉంటుందట. ఇంతకుముందు 'వడ చెన్నై 2' ధనుష్‌తో చేయాలని భావించిన వెట్రిమారన్, అది కుదరకపోవడంతో కొత్త కథను తీసుకుని, శింబుతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఇందులో మరో విశేషం ఏంటంటే, 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుండగా, సెట్స్‌పైకి ఈ నెలాఖరులోపే వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

# హిట్స్ లేవు.. అయినా తగ్గని క్రేజ్.. సోషల్ మీడియాలో రచ్చ లేపుతున్న బ్యూటీ..



మనగళం, : సినిమా ఇండస్ట్రీలో హిట్స్, ఫ్లాప్స్ అనేవి చాలా కామన్. హీరోలు, హీరోయిన్స్ చాలా మంది హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. కొంతమంది మాత్రం ఫ్లాప్స్ వస్తే కనిపించకుండా పోతారు. ముఖ్యంగా హీరోయిన్స్.. సినిమాలు ఫ్లాప్ అయితే చాలు ఐరెన్ లెగ్ అని ట్యాగ్ వేసేస్తారు. సినిమా అవకాశాలు కూడా తగ్గిపోతాయి.. క్రమంగా ఇండస్ట్రీలో కనిపించకుండాపోతారు.. కానీ ఈ హీరోయిన్ రూటే సపరేట్.. 20ఏళ్లుగా ఒక్క హిట్ అందుకోలేకపోయింది.. ఇరవై ఏళ్లకు పైగా సినీ ఇండస్ట్రీలో ఉంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఇరవై ఏళ్లుగా హిట్స్ మాత్రం అందుకోలేకపోయింది. కానీ ఆమె క్రేజ్ మాత్రం ఎక్కడ తగ్గలేదు. అందంలో అప్సరస.. గ్లామర్ డోస్ కూడా ఎక్కువే.. కానీ అదృష్టం మాత్రం దక్కలేదు ఈ చిన్నదానికి.. ఇంతకూ ఆమె ఎవరంటే.. బాలీవుడ్ ముద్దుగుమ్మ చిత్రాంగదా సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిత్రాంగదా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించి, అక్కడే పెరిగింది. బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది. 2005లో హజారోన్ ఖ్వైషీన్ ఐసీ అనే క్రైమ్ డ్రామాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ నుంచి హీరోయిన్ గా మారింది ఈ చిన్నది. హీరోయిన్ గానే కాదు నిర్మాతగానూ చేసింది. 2018లో సూర్మా అనే స్పోర్ట్స్ డ్రామాకు నిర్మాతగా వ్యవహరించింది. ఇటీవలే హౌస్‌ఫుల్ 5 సినిమాలోనూ కనిపించింది ఈ ముద్దుగుమ్మ. సినీ కెరీర్ లో చిత్రాంగదా సింగ్ తొమ్మిదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. ఆ సమయంలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ మిస్ చేసుకుంది. అలాగే ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. కెరీర్ లో నేను ఎన్నో తప్పులు చేశాను. నేను ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకున్నా.. గ్యాంగ్‌స్టర్ సినిమా నేను రిజెక్ట్ చేశా.. అంతే కాదు తను వెడ్స్ మను సినిమాను కూడా నేను మిస్ చేసుకున్నా.. మంగల్ పాండే'లో అమీషా పటేల్ చేసిన పాత్రను కూడా నేను రిజెక్ట్ చేశా.. అని తెలిపింది. సినిమాలు నిరాశపరిచినప్పటికీ ఆమె నటనకు ఎప్పుడూ మంచి మార్కులే పడ్డాయి. కానీ కమర్షియల్‌గా పెద్ద హిట్స్ లేకపోవడం ఆమె కెరీర్‌కు మైనస్‌గా మారింది. ఇప్పటికి కూడా ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో అవకాశాలు అందుకుంటుంది.

# జూలై 20న భారీ ఎత్తున హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్...



మనగళం, : దాదాపు మూడేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. చారిత్రాత్మక నేపథ్యంలో రూపొందిన 'హరి హర వీరమల్లు' జూలై 24న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నేపథ్యంలో, విడుదలకు నాలుగు రోజుల ముందు అంటే జూలై 20న భారీ ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తొలుత ఈ వేడుకను తిరుపతి లేదా విజయవాడలో నిర్వహించాలని యూనిట్ భావించినా, చివరికి విశాఖపట్నం సముద్రతీరాన్ని వేదికగా ఎంచుకున్నారు. అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని సమాచారం. రాజమౌళి అన్నగా గౌరవించే ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతాన్ని అందించడం, అలాగే పవన్- త్రివిక్రమ్ మధ్య ఉన్న సన్నిహిత సంబంధం, ఈ ఇద్దరినీ ఈ వేడుకకు ఆహ్వానించడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. నిర్మాత ఏ.ఎం. రత్నం వారిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు సమాచారం. ట్రైలర్ విడుదల అనంతరం సినిమా బిజినెస్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. అన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం ఫ్యాన్సీ ఆఫర్లు వస్తున్నట్లు టాక్.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ సినిమా విడుదలకానుంది. పవన్‌కు పాన్-ఇండియా స్థాయిలో ఉన్న క్రేజ్ సినిమాకు హైప్‌ను మరింత పెంచుతోంది. దర్శకుడు జ్యోతి కృష్ణ రూపొందించిన ఈ చిత్రాన్ని ఏఎం రత్నం సమర్పణలో, దయాకర్ రావు 'మెగా సూర్య ప్రొడక్షన్స్' బ్యానర్‌పై నిర్మించారు. సినిమా సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూర్చారు.పవన్ కళ్యాణ్ వీరమల్లు పాత్రలో కనిపించనుండగా ఔరంగజేబుగా ప్రతినాయక పాత్రలో బాబీ డియోల్ కనిపించి సందడి చేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా కనిపించనుంది. అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నోరా ఫతేహి క ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో సక్సెస్ అయిన తర్వాత విడుదలవుతున్న తొలి సినిమా హరిహర వీరమల్లు కావడంతో ఈ మూవీపై అందరిలో ఆసక్తి నెలకొంది.

# తరుణ్ భాస్కర్ అసహనం





మనగళం, : హాలీవుడ్ నుంచి వచ్చిన సూపర్‌మ్యాన్ సినిమాలోని పలు సన్నివేశాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కత్తిరించడంపై టాలీవుడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. హాలీవుడ్ నుంచి వచ్చిన సూపర్‌మ్యాన్ సినిమాలోని పలు సన్నివేశాలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కత్తిరించడంపై పలువురు సినీ ప్రముఖులు తప్పుబడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఉన్న ముఖ్యమైన 33 సెకండ్ల ముద్దు సన్నివేశాన్ని ఇండియన్ వెర్షన్‌లో కట్ చేయించింది సెన్సార్ బోర్డు. దీంతో ఈ విషయంపై బాలీవుడ్ నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తం చేసింది. సూపర్‌మ్యాన్ సినిమాలో ముద్దు సన్నివేశం తొలగించారని తెలిసింది. ఏం దిక్కుమాలిన చర్య ఇది. మనల్ని థియేటర్‌కి రమ్మన్ని పైరసీని ఎంకరేజ్ చేయవద్దని సెన్సార్ వాళ్లు కోరతారు. కానీ వాళ్లేమే ఇలాంటి పనులు చేస్తున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. థియేటర్‌కు వెళ్ళే అనుభవాన్ని ఎందుకు ఇంత దారుణంగా మారుస్తారు? మేము ఏం చూడాలనుకుంటున్నామో మమ్మల్ని నిర్ణయించుకోనివ్వండి. మా సమయంతో, మా డబ్బుతో ఏం చేయాలో మమ్మల్ని డిసైడ్ అవుతాము అంటూ శ్రేయా రాసుకోచ్చింది. అయితే ఈ విషయంపై తాజాగా తన వంతు గొంతు కలిపాడు టాలీవుడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్. సెన్సార్ తీసుకున్న ఈ నిర్ణయంపై తరుణ్ స్పందిస్తూ.. ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో, 'విలువలు' నేర్పించాలనే పేరుతో సినిమాలను సెన్సార్ చేయడం కాలం చెల్లిన పద్ధతిగా, హాస్యాస్పదంగా అనిపిస్తుంది. ఇది కళను నియంత్రించడానికి, నైతిక ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి చేసే ఒక తప్పుడు ప్రయత్నం. సమాజానికి కథల నుంచి రక్షణ కావాలన్నట్లుగా ఉంది. ఇది సంస్కృతిని కాపాడడం కాదు. వ్యక్తిగత అహంభావాలను పెంచి పోషించడమే. ఇది నిజంగా బాధాకరం అంటూ తరుణ్ రాసుకోచ్చాడు.

# లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ..!



మనగళం, : లార్డ్స్ మైదానంలో బ్యాటింగ్ అంత సులువు కాదని నాలుగో రోజూ నిరూపితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడిన మాదిరే.. టీమిండియా కూడా అదే బాటన నడుస్తోంది. లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ పతాక స్థాయికి చేరింది. ఒక్కో బంతికి ఏం జరుగుతుందోనని ఊపిరి బిగపట్టి చూడాల్సిన పరిస్థితి.. భారత బౌలర్ల ప్రతాపానికి ఆతిథ్య ఇంగ్లండ్‌ను 200ల్లోపే కట్టడి చేశామనే ఆనందం క్రమేపీ ఆవిరవుతోంది. ఎందుకంటే.. ఛేదనలో గిల్ సేన కనీసం 60 పరుగులైనా చేయకముందే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇక చివరి రోజు సాధించాల్సిన 135 పరుగులే ఇప్పుడు కొండంత లక్ష్యంగా కనిపిస్తోంది. ఇక భారమంతా రాహుల్, పంత్‌లపైనే..

లార్డ్స్ మైదానంలో బ్యాటింగ్ అంత సులువు కాదని నాలుగో రోజూ నిరూపితమైంది. ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడిన మాదిరే.. టీమిండియా కూడా అదే బాటన నడుస్తోంది. పరుగులు సాధించడం కష్టంగా మారిన ఈ పిచ్‌పై భారత్ 193 పరుగుల ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది. కానీ పేసర్ కార్స్ (2/11) ధాటికి ఆదివారం ఆట ముగిసే సమయానికి భారత్ 17.4 ఓవర్లలో 4 వికెట్లకు 58 పరుగులు చేసింది. రాహుల్ (33 బ్యాటింగ్) క్రీజులో ఉండగా.. జట్టు ఇంకా 135 పరుగులు వెనుకంజలో ఉంది. దీంతో చివరి రోజు పంత్, నితీశ్, జడేజాల ఆటపైనే విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. స్టోక్స్, ఆర్చర్‌లకు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 192 పరుగులకు ఆలౌటైంది. రూట్ (40), స్టోక్స్ (33) రాణించారు. స్పిన్నర్ సుందర్‌కు నాలుగు.. బుమ్రా, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.

పేసర్ల తడాఖా: 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్‌కు భారత పేసర్లు పరీక్ష పెట్టారు. పిచ్‌పై అనూహ్య బౌన్స్‌ను ఉపయోగించుకుంటూ కట్టడి చేశారు. దీంతో తొలి గంటలోనే జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా నర్సరీ ఎండ్ నుంచి పేసర్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి డకెట్ (12), పోప్ (4)ల పనిబట్టాడు. సెషన్ ఐదో ఓవర్‌లోనే తను డకెట్‌ను అవుట్ చేయగా.. కాసేపటికి పోప్‌ను ఎల్బీగా వెనక్కిపంపాడు. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించినా.. సిరాజ్ ఒత్తిడి మేరకు గిల్ రివ్యూ కోరాడు. రీప్లే పరిశీలించిన థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రటించాడు. ఇక చక్కగా కుదురుకున్న ఓపెనర్ క్రాలే (22)ను నితీశ్ వెనక్కిపంపాడు. అయితే 50/3 స్కోరుతో కష్టాల్లో పడిన వేళ రూట్‌కు జత కలిసిన బ్రూక్ ఎదురుదాడికి దిగాడు. ఆకాశ్ ఓవర్‌లో తను 4,4,6తో 15 రన్స్ రాబట్టాడు. అయితే ఆకాశ్ ఫుల్ లెంగ్త్ డెలివరీని స్వీప్ షాట్ ఆడి బ్రూక్ బౌల్డయ్యాడు. ఆ తర్వాత మూడు ఓవర్లకే జట్టు 98/4 స్కోరుతో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

సుందర్ మ్యాజిక్: రెండో సెషన్‌లో రూట్-స్టోక్స్ జోడీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసింది. పేసర్లు ఒత్తిడి పెంచినా వికెట్ తీయలేకపోయారు. దీంతో ఇద్దరూ క్రీజులో కుదురుకున్నారు. కెప్టెన్ గిల్ ఎట్టకేలకు 37వ ఓవర్ నుంచి స్పిన్నర్లను బరిలోకి దించాడు. సుందర్ పాత బంతితో మ్యాజిక్ చేస్తూ అత్యంత కీలకంగా మారిన ఈ జోడీకి బ్రేక్ వేశాడు. రూట్ స్వీప్ షాట్ ప్రయత్నంలో బౌల్డ్ కావడంతో ఐదో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యానికి చెక్ పడింది. కాసేపటికే స్మిత్ (8)ను సైతం సుందర్ బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఈ సెషన్‌లో 77 పరుగులు చేయగలిగింది. ఇక ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ ఒక్కసారిగా తడబడింది. సుందర్ ఓవర్‌లో స్వీప్‌కు వెళ్లి స్టోక్స్ వెనుదిరిగాడు. ఇక బుమ్రా తన వరుస ఓవర్లలో కార్స్ (1), వోక్స్ (10)లను బౌల్డ్ చేయగా.. సుందర్ ఆఖరి వికెట్‌ను తీసి ప్రత్యర్థిని 200లోపే కట్టడి చేశాడు.

తడబాటుతో ఆరంభం: లక్ష్య ఛేదనలో భారత్ ఇన్నింగ్స్ సాఫీగా ఏమీ సాగలేదు. రెండో ఓవర్‌లోనే జైస్వాల్‌ను పేసర్ ఆర్చర్ డకౌట్ చేశాడు. ఈ దశలో రాహుల్‌కు జతగా కరుణ్ కాసేపు క్రీజులో నిలిచాడు. అటు రాహుల్ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరు పెంచాడు. కానీ మరో ఎండ్‌లో వికెట్ల పతనం సాగింది. పేసర్ కార్స్ తన వరుస ఓవర్లలో కరుణ్, గిల్ (6) వికెట్లను తీసి భారత్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక సెషన్ ఆఖరి ఓవర్‌లో ఆకాశ్ (1)ను బౌల్డ్ చేసిన స్టోక్స్ గట్టి ఝలకే ఇచ్చాడు.

స్కోరుబోర్డుజి

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 387బీ

భారత్ తొలి ఇన్నింగ్స్: 387బీ

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలే (సి) జైస్వాల్ (బి) నితీశ్ 22బీ డకెట్ (సి) బుమ్రా (బి) సిరాజ్ 12బీ పోప్ (ఎల్బీ) సిరాజ్ 4బీ రూట్ (బి) సుందర్ 40బీ బ్రూక్ (బి) ఆకాశ్ 23బీ స్టోక్స్ (బి) సుందర్ 33బీ స్మిత్ (బి) సుందర్ 8బీ వోక్స్ (బి) బుమ్రా 10బీ కార్స్ (బి) బుమ్రా 1బీ ఆర్చర్ (నాటౌట్) 5బీ బషీర్ (బి) సుందర్ 2బీ ఎక్స్‌ట్రాలు: 32బీ మొత్తం: 62.1 ఓవర్లలో 192 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-22, 2-42, 3-50, 4-87, 5-154, 6-164, 7-181, 8-182, 9-185, 10-192బీ బౌలింగ్: బుమ్రా 16-3-38-2బీ సిరాజ్ 13-2-31-2బీ నితీశ్ 5-1-20-1బీ ఆకాశ్ 8-2-30-1బీ జడేజా 8-1-20-0బీ సుందర్ 12.1-2-22-4.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) స్మిత్ (బి) ఆర్చర్ 0బీ రాహుల్ (బ్యాటింగ్) 33బీ కరుణ్ (ఎల్బీ) కార్స్ 14బీ గిల్ (ఎల్బీ) కార్స్ 6బీ ఆకాశ్ (బి) స్టోక్స్ 1బీ ఎక్స్‌ట్రాలు: 4బీ మొత్తం: 17.4 ఓవర్లలో 58/4. వికెట్ల పతనం: 1-5, 2-41, 3-53, 4-58బీ బౌలింగ్: వోక్స్ 5-2-11-0బీ ఆర్చర్ 4-0-18-1బీ స్టోక్స్ 4.4-0-15-1బీ కార్స్ 4-1-11-2.

# ఫుల్ జోష్‌లో రిషబ్ పంత్..!



మనగళం, : టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఓ క్రేజీ రికార్డ్ మీద కన్నేశాడు. లార్డ్స్ టెస్ట్‌లో దాన్ని అధిగమించాలని చూస్తున్నాడు. మరి.. ఆ రికార్డు ఏంటనేది ఇప్పుడు చూద్దాం. టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అతడి బ్యాట్ ఓ రేంజ్‌లో గర్జిస్తోంది. వరుసగా సూపర్బ్ నాక్స్ ఆడుతున్నాడీ పించ్ హిట్టర్. తొలి రెండు టెస్టుల్లో అదరగొట్టిన పంత్.. ప్రతిష్టాత్మక లార్డ్స్ స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ సమయంలో కీపింగ్ చేస్తూ గాయపడిన పంత్.. ఆ తర్వాత ఇంజ్యురీని లెక్కచేయకుండా బ్యాటింగ్‌కు దిగాడు. టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన పంత్.. 112 బంతుల్లో 74 పరుగులు చేసి ఆదుకున్నాడు. కేఎల్ రాహుల్ (100)తో కలసి నాలుగో వికెట్‌కు 141 పరుగులు జోడించాడు. అలాంటోడు ఇప్పుడో అరుదైన రికార్డుపై కన్నేశాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..

చెరిపేయడం ఖాయం.. : భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ రికార్డుకు ఎసరు పెట్టాడు రిషబ్ పంత్. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ హిస్టరీలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రోహిత్ టాప్‌లో ఉన్నాడు. 69 ఇన్నింగ్స్‌ల్లో 2716 పరుగులు చేశాడు హిట్‌మ్యాన్. అయితే పంత్ వల్ల ఇప్పుడీ రికార్డు ప్రమాదంలో పడింది. డబ్ల్యూటీసీలో 65 ఇన్నింగ్స్‌లో కలిపి 2668 పరుగులు చేశాడు రిషబ్. రోహిత్ స్కోరుకు అతడు మరో 48 పరుగుల దూరంలో ఉన్నాడు. లార్డ్స్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో పంత్ ఎలాగూ బ్యాటింగ్‌కు దిగుతాడు. అతడు ఇప్పుడు ఉన్న ఫామ్‌కు సెకండ్ ఇన్నింగ్స్‌లో ఫిఫ్టీ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే రోహిత్ రికార్డును అతడు చెరిపేయడం కూడా పక్కా అనే చెప్పాలి. కాగా, గాయంతో బాధపడుతున్న పంత్ తర్వాతి మ్యాచులకు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది క్లారిటీ లేదు. ఒకవేళ అతడు ఆడకపోతే మరో వికెట్ కీపర్ ధృవ్ జురెల్‌ను రీప్లేస్ చేసే చాన్సులు ఉన్నాయి. కేఎల్ రాహుల్ రూపంలో మరో కీపర్ కూడా టీమ్‌లో ఉన్నాడు.

# కశ్యప్‌తో వివాహ బంధానికి సైనా నెహ్వాల్ ఫుల్‌స్టాప్..



మనగళం, :భారత స్టార్ షెట్లర్లు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ జంట తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. ఈ విషయాన్ని సైనా నెహ్వాల్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. ఏడేండ్ల వివాహ బంధానికి, 20 ఏండ్ల స్నేహానికి ముగింపు పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో ఆలోచించి, చర్చించిన తర్వాత తామిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పరస్పర అవగాహనతో సహృద్భావ వాతావరణంలో విడాకులు తీసుకుంటున్నామని చెప్పారు. 'జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు మార్గాల్లోకి తీసుకెళ్తుంది. చాలా ఆలోచన, చర్చల తర్వాత కశ్యప్ పారుపల్లి, నేను విడిపోవాలని నిర్ణయించుకున్నాం. మేము మా శాంతి, ఎదుగుదల, స్వస్థతను ఎంచుకుంటున్నాం. కశ్యప్‌తో నాకు ఎన్నో తీపి గుర్తులు ఉన్నాయి. ఇకపై మిత్రులుగా ఉంటాం. మా నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తారని, ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం' అని ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. సైనా, కశ్యప్ జంట 2018లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరూ ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. అక్కడే వారి స్నేహం ప్రేమగా మారడంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సైనా రెండుసార్లు కామన్వెల్త్ చాంపియన్‌గా నిలిచారు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు. 2015లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ 1 ర్యాంక్ సాధించారు. దీంతో ఆ ర్యాంక్ సాధించిన తొలి మహిళగా నిలిచారు. సైనా చివరిసారిగా జూన్ 2023లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. ఇక కశ్యప్ 2014లో కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించారు. 2024లో రిటైర్‌మెంట్ ప్రకటించిన ఆయన.. కోచింగ్ ప్రారంభించారు.

# బీఎఫ్‌ఐ ఎన్నికలకు కమిటీ నియమించిన ఐవోఏ



మనగళం, భారత బాక్సింగ్ సంఘం(బీఎఫ్ఐ)లో వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సందిగ్ధతకు తెరదించుతూ భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ) అధ్యక్షురాలు పీటీ ఉష..కమిటీని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని బీఎఫ్ఐ తాత్కాలిక ప్యానెల్ ఆదివారం ఒక ప్రకటనలో ధృవీకరించింది. ఆగస్టు31లోగా ఎన్నికలు పూర్తయ్యే అవకాశముందని తెలిపింది. ముగ్గురితో సభ్యులతో కూడిన ఐవోఏ కమిటీకి కోశాధికారి సహదేవ్ యాదవ్ అధ్యక్షతన వహించనుండగా, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు భూపేందర్‌సింగ్ భాజ్వా, అడ్వకేట్‌ట పాయాల్ కాక్రా సభ్యులుగా ఉన్నారు. 'ప్రస్తుత బీఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ గడువు ఫిబ్రవరి 2వ తేదీతో ముగిసినా..అప్పటి నుంచి ఎన్నికల తేదీని ప్రకటించలేదు. ఐవోఏ నియమించిన కమిటీ దేశం లో బాక్సింగ్ కార్యకలాపాలు, నిర్వహణపై దృష్టి సారించనుంది. దీనికి తోడు ప్రపంచ బాక్సింగ్‌తో సం బంధాలతో తీసుకోవాల్సిన తప్పనిసరి చర్యలు, ఎన్నికలను సరైన పద్ధతిలో నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్‌ను ప్రకటించనుంది. దీనికి సంబంధించి వారం రోజుల్లో ఐవోఏకు నివేదిక సమర్పించాల్సి ఉంది' అని ఐవోఏ వర్గాలు తెలిపాయి.

# వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ విజేత సిన్నర్ ఫైనల్లో అల్కరాజ్‌పై అద్భుత విజయం





మనగళం, ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో కొత్త విజేత ఆవిర్భవించాడు. ఆదివారం హోరాహోరీగా సాగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో జానిక్ సిన్నర్ 4-6, 6-4, 6-4, 6-4తో కార్లోస్ అల్కరాజ్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. మూడు గంటల పాటు ఆసక్తికరంగా సాగిన పోరులో ప్రపంచ నంబర్‌వన్ సిన్నర్ విజయకేతనాన్ని ఎగురవేశాడు. అల్కరాజ్ హ్యాట్రిక్ టైటిల్ ఆశలకు చెక్‌పెడుతూ సిన్నర్ తొలిసారి వింబుల్డన్ ట్రోఫీని సగర్వంగా ఒడిసిపట్టుకున్నాడు. తద్వారా తన కెరీర్‌లో నాలుగో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు.

నెల రోజుల క్రితం ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఎదురైన పరాభవానికి అల్కరాజ్‌పై సిన్నర్ దీటైన ప్రతీకారం తీర్చుకున్నాడు. అల్కరాజ్ చేతిలో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓటమికి వింబుల్డన్ ఫైనల్లో విజయంతో సమాధానమిచ్చాడు. ఆఖరి వరకు అభిమానులను అలరించిన ఫైనల్ పోరులో తొలి సెట్‌ను కోల్పోయిన సిన్నర్ అద్భుతంగా పుంజుకున్నాడు. అల్కరాజ్‌కు ఏమాత్రం అవకాశమివ్వకుండా పదునైన సర్వ్‌లకు తోడు బేస్‌లైన్ గేమ్‌తో కట్టిపడేశాడు. 4-6తో మొదటి సెట్ చేజార్చుకున్న ఈ ఇటలీ యువ సంచలనం రెండో సెట్ నుంచి చాంపియన్ ఆటతీరు కనబరిచాడు. ఆధిక్యాన్ని అంతకంతకు పెంచుకుంటూ వరుస గేమ్‌ల్లో స్పెయిన్ స్టార్ అల్కరాజ్‌ను నిలువరిస్తూ పాయింట్లు దక్కించుకున్నాడు. రెండో సెట్‌ను 6-4తో కైవసం చేసుకున్న సిన్నర్ మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. ఎక్కడా తడబాటుకు గురికాకుండా వరుసగా రెండు సెట్లను ఖాతాలో వేసుకుని వింబుల్డన్ విజేతగా నిలిచాడు. మ్యాచ్‌లో గణాంకాల విషయానికొస్తే సిన్నర్ 8 ఏస్‌లు సంధించగా, అల్కరాజ్ 15 ఏస్‌లు కొట్టాడు. అయితే అల్కరాజ్ 7 సార్లు అనవసర తప్పిదాలు చేస్తే సిన్నర్ రెండుసార్లకే పరిమితమయ్యాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310